విలేకరులు కావలెను

పెన్ సత్తా తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily





సంపుటి : 4 | సంచిక :81 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | మంగళవారం 11 ఆగస్టు 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool




## ఝార్ఖండ్ అసెంబ్లీ ముట్టడిలో ఉద్రిక్తత

- విద్యార్థులపై లాఠీఛార్జ్, వాటర్ కేనాన్ల ప్రయోగం
- పరీక్షల్లో అక్రమాలపై రాంచీలో విద్యార్థుల భారీ నిరసన
- అసెంబ్లీ వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించిన ఆందోళనకారులు
- బారికేడ్లు తొలగించేందుకు యత్నించడంతో వాటర్ కేనాన్లతో పోలీసులు అడ్డుకట్ట

# శరవేగంగా పనులు

- 2027 మార్చికి పోలవరం ప్రాజెక్టు తొలిదశ పనులు పూర్తి
- కేంద్రమంత్రి స్పష్టం
- రాజ్యసభలో పోలవరం నిర్మాణ పురోగతిపై వివరాలు వెల్లడి
- తొలిదశలో 41.15 మీటర్ల వరకే నీటి నిల్వకు అవకాశం
- 2023 ధరల ప్రకారం రూ.30,436.95 కోట్ల వ్యయం అంచనా



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పురోగతిపై కేంద్ర ప్రభుత్వం కీలక వివరాలు వెల్లడించింది. ప్రాజెక్టు తొలిదశలో 41.15 మీటర్ల వరకు నీటి నిల్వకు అవకాశం ఉందని స్పష్టం చేసింది. పోలవరం ప్రాజెక్టు పురోగతిపై రాజ్యసభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు కేంద్ర మంత్రి రాజ్‌భూషణ్ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా నిధులు, పనుల పురోగతి, నిర్వాసితుల తరలింపు తదితర అంశాలను సవివరంగా సభ ముందు ఉంచారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి 2023 ధరల ప్రకారం రూ.30,436.95 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుందని కేంద్ర మంత్రి రాజ్‌భూషణ్ తెలిపారు. ఈ మొత్తం వ్యయంలో రూ.12,157.53 కోట్లను కేంద్ర ప్రభుత్వం గ్రాంటుగా ఇస్తుందని వెల్లడించారు. 2021-22 ఆర్థిక సంవత్సరం నుంచి 2025-26 వరకు ఈ ప్రాజెక్టుకు కేంద్రం వివరాలు 2లో..

# పటిష్ఠ భద్రతతో పాస్‌బుక్కులు



- 2027 నాటికి భూముల రీసర్వే పూర్తి చేస్తాం: సీఎం చంద్రబాబు
- ఏలూరు జిల్లా కలిదిండిలో 'మీ భూమి--మీ హక్కు' కార్యక్రమం
- కొత్త పట్టాదారు పాస్‌బుక్కులు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు
- గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ రికార్డుల తప్పులను సరిదిద్దుతామని వెల్లడి
- బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ, క్యూఆర్ కోడ్‌తో పటిష్ఠమైన భద్రతా ఫీచర్లతో కొత్త పాస్‌బుక్కులు
- రెవెన్యూ సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ఏకైక ఎజెండా అని స్పష్టం

**అమరావతి**


రాష్ట్రంలో భూ రికార్డుల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామని, 2027 నాటికి భూముల రీసర్వే ప్రక్రియను పూర్తి చేసి, ప్రభుత్వ అధికారిక చిహ్నంతో కూడిన పట్టాదారు పాస్‌బుక్కులను రైతులకు, భూ యజమానులకు అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రెవెన్యూ సంబంధిత సమస్యలను పరిష్కరించడమే తమ కూటమి ప్రభుత్వ ఏకైక ఎజెండా అని ఆయన పునరుద్ఘాటించారు. సోమవారం ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గంలోని కలిదిండిలో జరిగిన 'మీ భూమి--మీ హక్కు' పట్టాదారు పాస్‌బుక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్లజర్ల దుర్గాభవాని అనే మహిళా రైతుకు అధికారిక చిహ్నంతో కూడిన కొత్త పట్టాదారు పాస్‌బుక్‌ను అందజేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో సీఎం మాట్లాడుతూ.. కేంద్రంలో, రాష్ట్రంలో ఉన్న డబుల్ ఇంజిన్ ప్రభుత్వం బుల్లెట్ వేగంతో వివరాలు 2లో..



## గందరగోళం సృష్టించడమే ఆయన లక్ష్యం

- సభలో నుంచి పారిపోవద్దు రాహుల్
- సజావుగా పనిచేయకుండా అడ్డుకోవడమే వారి ఉద్దేశం: బీజేపీ
- గత 15 రోజులుగా పార్లమెంటుకు ఉద్దేశపూర్వకంగా అంతరాయం కలిగిస్తున్నారని కేంద్ర మంత్రి జేపీ నడ్డా ధ్వజం
- అమిత్ షా ఇచ్చే సమాధానాన్ని వినే ధైర్యం కాంగ్రెస్‌కు ఉందా అని రిజిజు ప్రశ్న

# సురక్షితంగా తీసుకొస్తాం



- థాయ్‌లాండ్‌లో చిక్కుకున్న తెలుగు యువతకు అండగా మంత్రి నారా లోకేశ్
- ఉద్యోగాల పేరుతో థాయ్‌లాండ్‌కు వెళ్లి మోసపోయిన తెలుగు యువత
- సైబర్ నేరగాళ్ల చెర నుంచి తప్పించుకుని సరిహద్దుల్లో చిక్కుకున్న బాధితులు
- తమను రక్షించాలంటూ సోషల్ మీడియా ద్వారా అభ్యర్థన
- స్పందించిన మంత్రి నారా లోకేశ్, సురక్షితంగా రప్పిస్తామని హామీ
- విదేశాంగ శాఖ అధికారులతో సమన్వయం చేస్తున్నట్లు వెల్లడి

**అమరావతి**

ఉద్యోగాల ఆశతో థాయ్‌లాండ్‌కు వెళ్లి, సైబర్ నేరగాళ్ల చేతిలో చిక్కి మోసపోయిన తెలుగు యువతకు ఏపీ ప్రభుత్వం అండగా నిలిచింది. మయన్మార్-థాయ్‌లాండ్ సరిహద్దుల్లో నిస్సహాయ స్థితిలో చిక్కుకుపోయిన వారిని సురక్షితంగా స్వదేశానికి రప్పిస్తామని రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారు. ఈ మేరకు అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేసి, కేంద్ర విదేశాంగ శాఖతో సమన్వయం చేస్తున్నట్లు ఆయన వివరాలు 2లో..

## మోదీ, షా ధైర్యం చేయడంలేదు

- పార్లమెంటులో ప్రతిష్టంభన తొలగించేందుకు కాంగ్రెస్ 3 డిమాండ్లు
- ఢిల్లీలో యువతపై దాడికి ఆదేశించింది అమిత్ షానా కాదో చెప్పాలని డిమాండ్
- యువతపై జరిగిన దాడికి ప్రధాని మోదీ క్షమాపణ చెప్పాలని డిమాండ్
- రామమందిరంలో దొంగతనం అంశంపైనా చర్చకు డిమాండ్





## రామమందిర పూజారులకు కొత్త డ్రెస్ కోడ్

ఇకపై రోజూ పసుపు రంగు వస్త్రాలే!

# గోవింద నామాలతో పేరడీలా?

- వైఎస్సార్సీపీ నేతలపై పవన్ కల్యాణ్ ఫైర్
- నెల్లూరులో వైఎస్సార్సీపీ నేతల తీరుపై డిప్యూటీ సీఎం ఆగ్రహం
- రాజకీయాల కోసం పవిత్ర దైవ నామాలతో పేరడీలు చేయడం దారుణమన్న జనసేనాని
- హిందూ ధార్మిక విశ్వాసాలు, భక్తుల మనోభావాలను దెబ్బతీశారని మండిపాటు



**అమరావతి**

రాజకీయ నిరసనల కోసం పవిత్రమైన దైవ నామాలను, భక్తి గీతాలను అపహాస్యం చేయడంపై ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. నెల్లూరు నగరంలో వైఎస్సార్సీపీ నేతలు చేపట్టిన నిరసన కార్యక్రమంలో గోవింద నామాలను పేరడీలుగా పాడటాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పార్టీ శ్రేణులకు పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు జనసేన పార్టీ అధికారిక 'ఎక్స్' వేదికగా ఒక ప్రకటన విడుదల చేసింది. నెల్లూరు నగరంలో వైఎస్సార్సీపీ నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఆ నిరసనల్లో వారు రాజకీయ విమర్శల కోసం దైవాన్ని కొలిచే మంత్రాలు, పవిత్ర నామాలను వాడుకున్నారు. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని భక్తితో కొలుస్తూ ఆలపించే పవిత్ర దైవ నామాలను పేరడీలుగా మార్చేశారు. భక్తి గీతాలను తమ రాజకీయ అవసరాల కోసం అపహాస్యం చేస్తూ పాడారు. వైఎస్సార్సీపీ నేతల ఈ తీరు వివాదాస్పదంగా మారింది. దీనిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సీరియస్‌గా వివరాలు 2లో..

## తెలుగు అమ్మాయిలతో స్కెచ్..

- ఢిల్లీ కేంద్రంగా భారీ మోసం గుట్టురట్టు!
- ఢిల్లీలోని ఫేక్ కాల్ సెంటర్లపై తెలంగాణ సైబర్ బ్యూరో దాడులు
- తెలుగు మాట్లాడే యువతులనే టెలీకాలర్లుగా నియమించుకున్న కేటుగాళ్లు
- లోన్ల పేరుతో మోసం, 21 మంది యువతులతో పాటు వ్యక్తి అరెస్టు
- ప్రధాన సూత్రధారులు పరారీ, కొనసాగుతున్న దర్యాప్తు



# గోదావరి (వశిష్ట) నదిపై వంతెన పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

**పి గన్నవరం ఆగస్టు 10**
?రూ. 71.43 కోట్లతో లంక గ్రామాల కల నిజం చేస్తున్న కూటమి ప్రభుత్వం ?వచ్చే మార్చికల్లా నిర్మాణ పనులు పూర్తి చేస్తాం: జుచీజ
?డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధతో పెరిగిన నిధులు: ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ గోదావరి (వశిష్ట) నదిపై లంక గ్రామాల ప్రజల రవాణా కష్టాలను తీరుస్తూ, ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను ఈఎన్‌సీ (జుచీజ) దీ. బాలునాయక్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ (ూ××దీ) నిధులతో చేపడుతున్న ఈ పనులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ... వచ్చే మార్చి నెల నాటికి వంతెన నిర్మాణాన్ని పూర్తిగా అందుబాటులోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. పంచాయతీ రాజ్ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోనసీమ లంక గ్రామాలపై ప్రత్యేక అభిమానంతో ఈ వంతెన నిర్మాణానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని కొనియాడారు.
?గతంలో ఉన్న రూ. 49.50 కోట్ల అంచనా వ్యయాన్ని, నిర్మాణంలో అవాంతరాలు రాకుండా రూ. 71.43 కోట్లకు సవరించి (=వజఅంవస ూఖఅష్ఱశీఅ) అదనంగా రూ. 21 కోట్లు మంజూరు చేయడమే కాకుండా, బాక్స్ కల్వర్టుల నిర్మాణానికి ఆమోదం



తెలిపారని వివరించారు. వంతెన పనులు ఎక్కడా ఆగకుండా నిధులు కేటాయించిన డిప్యూటీ సీఎంకి లంక గ్రామాల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.
?సాంకేతిక అంశాలు పరిశీలన -- సిబ్బందికి అభినందనలు ?పరిశీలనలో భాగంగా డిప్యూటీ ఈఈ (ణఎ. జుజు) అన్యం రాంబాబు 6వ స్పాన్‌పై గిర్డర్లు ఏర్పాటు చేసే విధానం, దానికి సంబంధించిన సాంకేతిక వివరాలను ఈఎన్‌సీ బాలునాయక్, ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణలకు వివరించారు. ?వంతెన నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, పనులను వేగవంతం చేస్తున్న కాంట్రాక్టర్ూ్ా. రాజు, ఇంజనీరింగ్ అధికారులైన ూజు రామకృష్ణారెడ్డి, జుజు సీతం నాయుడు, ణఎ. జుజు అన్యం రాంబాబు, ూజుజులు సత్యనారాయణ, కొండలరావులను ఈఎన్‌సీ మరియు ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.
వంతెనకు ఇరువైపులా (ూఎప్ఎవత్) అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి కావలసిన 36,000 క్యూబిక్ మీటర్ల మట్టి సేకరణపై జిల్లా కలెక్టర్‌తో సంప్రదింపులు జరిపామని, వరద ప్రవాహం తగ్గగానే మట్టి తోలే పనులు ప్రారంభించడానికి తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.
?లంక భూములు గోదావరి కోతకు గురికాకుండా నివారించడానికి "గ్రాయన్స్" (+తీశీఎఅవం) నిర్మించాలని స్థానిక ప్రజాప్రతినిధులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై కూడా సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# జనాలు ఓట్లు రాలుస్తాయా.....

**విజయవాడ :** వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి పర్యటనలు ఎప్పుడూ రాజకీయంగా చర్చనీయాంశంగానే మారుతుంటాయి. ఆయన ఎక్కడికి వెళ్లినా పెద్ద ఎత్తున ప్రజలు కనిపించడం సహజమే. గతంలో పార్టీ నాయకులు ప్రత్యేకంగా జనసమీకరణ చేపట్టేవారనే విమర్శలు వినిపించేవి. అయితే ఇప్పుడు పరిస్థితి మారిందని వైసీపీ నాయకులు చెబుతున్నారు. జగన్ పర్యటనలకు ప్రజలు స్వచ్ఛందంగా వస్తున్నారని, ఎవరినీ ప్రత్యేకంగా తీసుకురావాల్సిన అవసరం లేదని వారు వాదిస్తున్నారు. ఇటీవల శ్రీకాకుళం తూర్పుగోదావరి జిల్లాల్లో జరిగిన పర్యటనల్లో కనిపించిన జనసందోహాన్ని ఇందుకు ఉదాహరణగా చూపిస్తున్నారు.అయితే ఈ పరిస్థితిని మరో కోణంలో కూడా రాజకీయ విశ్లేషకులు పరిశీలిస్తున్నారు. పెద్ద ఎత్తున జనాలు రావడం రాజకీయంగా బలం చూపించినా, భద్రతా పరంగా మాత్రం సవాళ్లు పెంచుతుందని వారు అభిప్రాయపడుతున్నారు. భారీగా ప్రజలు చేరడం వల్ల తొక్కిసలాటలు, ఆస్తి నష్టం లేదా అనుకోని ఘటనలు జరిగే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. అలాంటి సంఘటనలు భవిష్యత్తులో రాజకీయంగానే కాకుండా చట్టపరంగానూ ఇబ్బందులు తీసుకురావచ్చని అంచనా వేస్తున్నారు.ఇటీవల తూర్పుగోదావరి జిల్లాలో జరిగిన పర్యటన సందర్భంగా ఒక మహిళకు చెందిన దుకాణం దెబ్బతినడం, పొగాకు బేళ్లపై కొందరు ఎక్కి తొక్కడం వంటి ఘటనలు చర్చకు వచ్చాయి. అలాగే శ్రీకాకుళం జిల్లాలో మహిళా ఎస్సై విధులు నిర్వహిస్తున్న సమయంలో జరిగిన తోపులాట కూడా వివాదాస్పదమైంది. ఈ సంఘటనలకు సంబంధించిన వీడియోలు, వివరాలను అధికార వర్గాలు ప్రత్యర్థి పార్టీ నాయకులు నమోదు చేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.గతంలో గుంటూరు జిల్లాలో జరిగిన మరో ఘటన కూడా తరచూ ప్రస్తావనకు వస్తోంది. ఒక పార్టీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించేందుకు జగన్ వెళ్లిన సమయంలో జరిగిన రద్దీలో మరో కార్యకర్త వాహనం కింద పడి ప్రాణాలు కోల్పోయిన సంఘటనపై కేసు నమోదైంది. ఇలాంటి సంఘటనలు రాజకీయ కార్యక్రమాల్లో భద్రత ఎంత ముఖ్యమో గుర్తు చేస్తున్నాయి.ఇదే తరహా ఘటనలు దేశంలోని ఇతర రాష్ట్రాల్లో కూడా చోటుచేసుకున్నాయి. తమిళనాడులో విజయ్ నిర్వహించిన భారీ ర్యాలీ సందర్భంగా తొక్కిసలాట జరిగి పలువురు ప్రాణాలు కోల్పోయిన విషయం దేశవ్యాప్తంగా చర్చకు వచ్చింది. అలాగే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర సమయంలో కూడా భారీ జనసందోహం కారణంగా కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయి. బీహార్ లో ప్రశాంత్ కిశోర్ పాదయాత్ర సందర్భంగా భద్రతా సమస్యలు వెలుగులోకి వచ్చాయి.ఈ పరిణామాల నేపథ్యంలో రాజకీయ సభలు, ర్యాలీలు, పాదయాత్రల నిర్వహణలో భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. పెద్ద




సంఖ్యలో ప్రజలు హాజరయ్యే కార్యక్రమాలపై ప్రభుత్వం, పోలీసులు మరింత అప్రమత్తంగా వ్యవహరించే అవకాశముంది. భవిష్యత్తులో జగన్ చేపట్టే పాదయాత్ర లేదా ఇతర భారీ కార్యక్రమాలకు అనుమతులు, భద్రతా నిబంధనల విషయంలో మరింత కఠినమైన షరతులు విధించే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రాజకీయ బలం చూపించడమే కాకుండా ప్రజల భద్రతను కాపాడటం కూడా అన్ని పార్టీల ప్రధాన బాధ్యత అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**జైలు కెళ్తే టిక్కెట్ గ్యారంటీ**

వైసీపీలో ఇపుడు కొత్త చర్చ సాగుతోంది. పార్టీ కోసం జనంలో ఉండి పోరాడామని ఎవరు చెప్పినా దానికి అధికారిక పత్రం ఏమి ఉంటుంది అన్నదే అంతా అనుకుంటారు. అదే ఏదో విధంగా జనంలోకి వచ్చి పోరాటాలు చేస్తే ఆ మీదట ఎటూ పోలీసులు కేసు కడతారు, అలా అరెస్టు అయి జైలు పాలు అయితే అది నేరుగా అధినాయకత్వం దృష్టిలోకి వెళ్తుందని తప్పకుండా అలాంటి వారికే టికెట్ దక్కుతుందని అంటున్నారు. వైసీపీలో ఈ అరెస్టులు జైళ్ళు ఇలా ఎంతో మంది నాయకులు గత రెండేళ్ళుగా ఎదుర్కొంటూ వచ్చారు, ఇపుడు మరింత మంది జైలులో ఉన్నారు, ఇంకొంతమంది జైలుకు వెళ్ళే బాటలో ఉన్నారని అంటున్నారు. వైసీపీ నేతలు ఎవరైనా అరెస్టు అయితే ఆ పార్టీ అధినాయకత్వం నుంచి భారీ రియాక్షన్ వస్తోంది. నేరుగా జగన్ ట్వీట్ చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం మీద విమర్శలు కూడా అందులో చేస్తున్నారు. అంతే కాదు వారికి పరామర్శలు ఆ మీదట భారీ ప్రచారం వంటివి వెంటవెంటనే జరిగిపోతున్నాయి. ఇటీవల కాలంలో చూసుకుంటే శ్రీకాకుళం జిల్లాలో మాజీ మంత్రి సీదరి అప్పలరాజు అరెస్టు అయితే జగన్ పరామర్శకు జైలు దాకా వెళ్ళి వచ్చారు. ఆ తరువాత కర్నూలు జిల్లాకు చెందిన ఎమ్మెల్యే విరూపాక్షని అరెస్టు చేశారు. ఇపుడు శ్రీకాకుళంలో ఆముదాలవలస ఇంచార్జి చింతాడ రవి కుమార్ ని అరెస్టు చేశారు. దీంతో వైసీపీ నేతలు అంతా ఆయనకు సంఘీభావం ప్రకటించారు. అధినాయకత్వం కూడా దీని మీద ఘాటుగా స్పందించింది. ఆముదాలవలస అంటే మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం అందరికీ గుర్తుకు వస్తారు. అలాంటి చోట 2024 ఎన్నికల తరువాత వైసీపీ అధినాయకత్వం చేసిన మార్పులలో భాగంగా యువ నేత అయిన చింతాడ రవికుమార్ కి ఇంచార్జి బాధ్యతలు అప్పగించింది. ఆయన నాటి నుంచి పార్టీని యాక్టివ్ గా చేస్తున్నారు. జగన్ తాజా శ్రీకాకుళం పర్యటనలో ఆయన భారీ జనాలతో తరలి వచ్చారు. ఈ సందర్భంగానే మహిళా ఎస్సైతో జరిగిన గొడవలో ఆయనను అరెస్టు చేశారు. ఇక ఇపుడు ఆయనకు ఆముదలవలస టికెట్ ఖరారు అయినట్లే అని అంటున్నారు. మరో వైపు భూ కబ్జా ఆరోపణల మీద మాజీ స్పీకర్ కుటుంబం ఇబ్బందులు పడుతోంది. దాంతో కూడా చింతాడ రవి కుమార్ కి కలసి వచ్చింది అని అంటున్నారు.

# ఉలవపాడులో పునాస మామిడికి డిమాండ్

**ఒంగోలు :** ఏపీలో ఉలవపాడు మామిడి రైతుల పంట పండింది. ఈ సీజన్‌లో దొరికే పునాస రకం మామిడితో భారీ లాభాలు అందుకుంటున్నారు. ఈసారి కేజీ కాయలు రూ.50 వరకు పలుకుతున్నాయి.. దీంతో రైతులు ఆనందంలో ఉన్నారు. ఈ నెలలో ఓనం పండగ కూడా ఉండటంతో మామిడి కాయలకు ఇంకా మంచి ధర వస్తుందని రైతులు ఆశిస్తున్నారు. ఈ ఏడాది కాస్త లాభాలు వస్తాయని చెబుతున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో ప్రకాశం జిల్లా ఉలవపాడు మామిడి కాయలు బాగా ఫేమస్. బంగినపల్లి, రసాలు సహా పలు రకాల మామిడి కాయలు సీజన్‌లో దొరుకుతాయి. మార్చి నెలలో సీజన్ మొదలైతే.. జూన్ వరకు కొనసాగుతుంది. ప్రతి ఏటా సీజన్ ముగిశాక కూడా మామిడి రైతులు పునాస రకం కాయల ద్వారా ఆదాయం పొందుతున్నారు. కొన్నేళ్లుగా పునాస కాయలకు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో రైతులు ఆందోళనలో ఉన్నారు. ఈ ఏడాది మాత్రం అలా కాదు.. పునాస కాయల ధరలు దుమ్మ రేపుతున్నాయి.. భారీగా లాభాలు వచ్చే అవకాశం



ఉందంటున్నారు.ప్రకాశం జిల్లా గుడ్లూరు, ఉలవపాడు మండలాలు సహా అన్ని చోట్లా కలిపి పునాస మామిడిని ఐదువేల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. ప్రధానంగా బంగినపల్లి, రసాలు, బెంగళూరు రకం కాయల సీజన్ తర్వాత.. జులై, ఆగస్టు నెలల్లో పునాస పంట చేతికి వస్తుంది. నాలుగైదు రోజులుగా ఈ పునాస రకం మామిడి కాయలకు మార్కెట్‌లో గిరాకీ పెరిగింది. కేజీ రూ.50 వరకు పలుకుతోంది.. టన్ను రూ.50వేల వరకు ఉంది. గుడ్లూరు మండలంలో ప్రతి రోజూ నాలుగు టన్నులు వరకు కాయలు చెన్నై, బెంగళూరు సహా ఇతర ప్రాంతాలకు ఎగుమతి అవుతున్నాయి. ఉలవపాడుకు ఈ కాయల్ని తీసుకొచ్చి ఇతర రాష్ట్రాలకు లారీల ద్వారా పంపిస్తున్నారు.ఈ పునాస మామిడి కాయలు కేరళంలో నిర్వహించే ఓనం పండగకు వినియోగిస్తుంటారు. అందుకే కేరళం రాష్ట్రానికి ఎగుమతులు ఎక్కువగా పునాస కాయల్ని ఎగుమతి చేస్తుంటారు. ఆగస్టు నెలాఖరులో ఈ పండగ ఉండటంతో.. కాయల ధర మరింత పెరిగే అవకాశం ఉందని, లాభాలు వస్తాయని రైతులు ఆనందంలో ఉన్నారు. ఈ ఏడాది బంగినపల్లి దిగుబడి బావుంది.. కానీ ధరలు మాత్రం లేవు. సీజన్ ముగిసే సమయంలో టన్ను రూ.60వేలు కూడా పలకలేదు. దీంతో రైతులు పెట్టుబడులు కూడా రాలేదని నిరాశ చెందారు.. ఈసారి పునాస రకం మామిడి కాయలకు మంచి ధర రావడంతో ఆ నష్టాల నుంచి కాస్త బయటపడతామని చెబుతున్నారు.

## విఘ్నేశ్వర ఆలయ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ సంతోషి కి ఘన సత్కారం



**అమలాపురం,** ఆగస్టు 10 అయినవిల్లి సిద్ధి వినాయక స్వామి వారి ఆలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు గా నియమితులైన బీజేపీ నాయకులు అల్లవరపు సంతోషి రవిశర్మ ను సోమవారం బీజేపీ మండల అధ్యక్షులు యనమదల వెంకటరమణ ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి వెంకటేశ్వరరావు శాలువా వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆది గణపతికి సేవ చేసుకునే అవకాశం వచ్చినందుకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర నాయకులు కొప్పనాతి శ్రీరామచంద్రమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి సరెళ్ళ దాసు, వైస్ ప్రెసిడెంట్ కంచర్ల శివ రామ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను అధికారుల వద్దకు తీసుకు వెళ్లడమే లక్ష్యం: గనిశెట్టి



**అమలాపురం,** ఆగస్టు 10 ప్రజా సమస్యలను అధికారుల వద్దకు తీసుకు వెళ్ళటమే లక్ష్యంగా బీజేపీ జనతా వారధి కార్యక్రమం నిర్వహిస్తున్నామని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. అయినవిల్లి మండల బీజేపీ అధ్యక్షులు యనమదల వెంకటరమణ ఆధ్వర్యంలో సోమవారం మండల కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పలు సమస్యలను ఎంపీడీవో సరోవర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గనిశెట్టి వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ మండలం లో చాలా గ్రామాలలో విద్యుత్ లో ఓల్టేజ్ సమస్య ఉందని పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వచ్చిన సమస్యలను సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.

## సురక్షితంగా తీసుకొస్తాం..

-మొదటిపేజీ తరువాయి

తెలిపారు.

**వివరాల్లోకి వెళితే...**

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరు, హైదరాబాద్‌కు చెందిన ముగ్గురు, పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఒకరితో సహా మొత్తం ఆరుగురు యువకులు మంచి ఉద్యోగాల కోసం ఓ ఏజెంట్‌ను నమ్మి థాయ్‌లాండ్‌కు వెళ్లారు. అయితే, అక్కడకు చేరాక వారు మోసపోయారని గ్రహించారు. సైబర్ నేరాలకు పాల్పడే ఓ ముఠా వీరిని నిర్బంధించి, తీవ్రమైన ఒత్తిడి, వేధింపులకు గురిచేస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాల్లోకి బలవంతంగా దించింది. ఈ నరకం నుంచి బయటపడేందుకు బాధితులు ఎలాగోలా కొంత డబ్బు చెల్లించి, వారి చెర నుంచి తప్పించుకున్నారు. ప్రస్తుతం వారు థాయ్‌లాండ్ వైపు ఉన్న మయన్మార్ సరిహద్దు ప్రాంతానికి చేరుకుని అక్కడే చిక్కుకుపోయారు. తమను ఎక్కడికైనా తరలించే ప్రమాదం ఉందని భయపడుతూ, తమను రక్షించాలంటూ సోషల్ మీడియా ద్వారా వేడుకున్నారు. ఈ వీడియోలు, పోస్టులు వైరల్ కావడంతో విషయం వెలుగులోకి వచ్చింది.

**స్పందించిన మంత్రి లోకేశ్**

ఈ విషయం తన దృష్టికి రావడంతో మంత్రి నారా లోకేశ్ వెంటనే స్పందించారు. బాధితుల ఆందోళన, వేదనను తాను అర్థం చేసుకోగలనని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. "థాయ్‌లాండ్‌లో చిక్కుకున్న యువత పరిస్థితి గురించి తెలిసింది. వారి కుటుంబ సభ్యుల ఆందోళనను అర్థం చేసుకోగలను. బాధితులను సురక్షితంగా వెనక్కి తీసుకువచ్చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం" అని లోకేశ్ హామీ ఇచ్చారు. తక్షణమే అధికారులతో మాట్లాడి, కేంద్ర విదేశాంగ శాఖ, సంబంధిత రాయబార కార్యాలయ అధికారులతో సమన్వయం చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. బాధితుల కుటుంబ సభ్యులు తన కార్యాలయాన్ని సంప్రదించవచ్చని, వారికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ చర్యలతో బాధితులు త్వరలోనే సురక్షితంగా స్వదేశానికి తిరిగి వస్తారని ఆశాభావం వ్యక్తమవుతోంది.

## పటిష్ఠ భద్రతతో కొత్త పాస్‌బుక్కులు

-మొదటిపేజీ తరువాయి

అభివృద్ధిని పరుగులు పెట్టిస్తోందన్నారు. రెండో ప్రపంచ యుద్ధంలో పాల్గొన్న మాజీ సైనికులకు కేటాయించిన భూములను సెక్షన్ 22–ూ పరిధిలో పెట్టి ఇబ్బందులకు గురిచేస్తే, తమ ప్రభుత్వం ఆ సమస్యను పరిష్కరించి వారికి పట్టాలు అందించిందని గుర్తుచేశారు.

**గత ప్రభుత్వ వైఫల్యాలపై విమర్శలు**

2019–2024 మధ్య గత ప్రభుత్వ హయాంలో జరిగిన విధ్వంసం రెవెన్యూ రికార్డులను తీవ్రంగా దెబ్బతీసిందని చంద్రబాబు ఆరోపించారు. భూములు, ఆస్తులను డిజిటల్‌గా 22–ూ పరిధిలోకి తెచ్చి వివాదాలు సృష్టించారని మండిపడ్డారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే భూ సమస్యలపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వెల్లువెత్తాయని తెలిపారు. ఈ నేపథ్యంలో భూ రికార్డులను శుభ్రపరిచి, క్రమబద్ధీకరించేందుకు 'రెవెన్యూ రికార్డ్స్ రిఫార్మ్స్ 2026'ను ప్రవేశపెట్టినట్లు వివరించారు.

**పటిష్ఠ భద్రతతో కొత్త పాస్‌బుక్కులు**

కొత్తగా జారీ చేస్తున్న పట్టాదారు పాస్‌బుక్కులలో కరెన్సీ నోట్లకు వినియోగించే తరహాలోనే పటిష్ఠమైన భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నామని సీఎం తెలిపారు. ఆస్తుల వివరాలను మార్చేందుకు వీలులేకుండా బ్లాక్‌చెయిన్ టెక్నాలజీని, దీనికి అదనంగా క్యూఆర్ కోడ్ వంటి సాంకేతిక భద్రతా ఫీచర్లను పొందుపరిచామన్నారు. రైతుల సమక్షంలోనే రీసర్వే నిర్వహిస్తూ, వారి ఈ–కేవైసీ తీసుకున్నాకే గ్రామసభలు పెట్టి

# పెడనలో ఇద్దరు బాలికల అదృశ్యం కేసులో ఇద్దరు యువకుల అరెస్ట్.

**పోక్సో చట్టం కింద కేసు నమోదు -- జిల్లా ఎస్పీ శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు, ఐపీఎస్.,**

**అభినందించిన మానవ హక్కుల ప్రధాన కార్యదర్శి డా. గోవాడ ప్రశాంతి**

**పెడన ఆగస్టు 10** పెడన మండలంలో ఇద్దరు బాలికలు అదృశ్యమైన ఘటనకు సంబంధించి ఇద్దరు యువకులను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ శ్రీ వి విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు తెలిపారు. బాలికల తల్లి ఇచ్చిన ఫిర్యాదులో లైంగిక దాడికి సంబంధించిన ఆరోపణలు వెలుగులోకి రావడంతో బందరు తాలూకా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. విలేకరుల సమావేశంలో మానవ హక్కుల ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోవాడ ప్రశాంతి మాట్లాడుతూ... "ఆగస్టు 6వ తేదీన పెడన మండల పరిధిలో ఇద్దరు బాలికలు అదృశ్యమైనట్లు పోలీసులకు సమాచారం అందింది. వెంటనే స్పందించిన పోలీసులు బాలికలను ట్రేస్ చేసి, వారు ఎక్కడికి వెళ్లారు, ఎవరితో వెళ్లారు, ఏ వాహనంలో ప్రయాణించారు, తిరిగి ఎలా ఇళ్లకు చేరుకున్నారు అనే అంశాలపై దర్యాప్తు చేపట్టారు.ఆగస్టు 7వ తేదీ తెల్లవారుజామున బాలికలు తిరిగి ఇళ్లకు చేరుకున్నారు. అయితే అదే రోజు సాయంత్రం ఒక బాలిక తల్లి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో లైంగిక దాడికి సంబంధించిన ఆరోపణలు చేశారు. దీంతో ఫిర్యాదులో పేర్కొన్న అంశాల ఆధారంగా బందరు తాలూకా పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబర్.252/2026గా కేసు నమోదు చేసి, పోక్సో చట్టంలోని సెక్షన్లు 3, 4తో పాటు బి ఎన్ ఎస్ లోని సంబంధిత సెక్షన్ల కింద దర్యాప్తు కొనసాగిస్తున్నాం.ఈ కేసులో శ్యామ్ కిరణ్ (20), కోకిలగడ్డ సిద్ధు (20) లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శ్యామ్ కిరణ్ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. బాలికలపై లైంగిక దాడికి పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలపై నిందితులను విచారిస్తూ, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు మరియు ఆధారాలను సేకరిస్తున్నాం.నిందితులను న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించేందుకు చర్యలు చేపట్టాం. కేసు దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసి, నిర్ణీత గడువులో చార్జ్‌షీట్ దాఖలు చేస్తాం. కేసును ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో త్వరితగతిన విచారణకు వచ్చేలా అవసరమైన చర్యలు తీసుకుంటాం.

దర్యాప్తులో భాగంగా బాలికలు ఒక నిందితుడికి పరిచయం ఉన్న వ్యక్తితో వెళ్లినట్లు గుర్తించాం. అయితే బాలికల భద్రత, గోప్యతను దృష్టిలో ఉంచుకుని వారి పేర్లు, పాఠశాల, హాస్టల్, తల్లిదండ్రుల వివరాలు, నివాస ప్రాంతం లేదా ఇతర గుర్తింపు వివరాలను బహిర్గతం చేయమని చెప్పారు.అలాగే బాలికలు సంబంధిత ప్రాంగణం నుంచి ఎలా బయటకు వచ్చారు, అక్కడ భద్రతా లోపాలు ఏమైనా ఉన్నాయా, ఎవరి నిర్లక్ష్యం లేదా బాధ్యతారాహిత్యం వల్ల ఈ ఘటనకు అవకాశం ఏర్పడింది అనే అంశాలపై కూడా ప్రత్యేక దర్యాప్తు కొనసాగుతోంది. విచారణలో నిర్లక్ష్యం లేదా బాధ్యతారాహిత్యం ఉన్నట్లు తేలితే సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటాం.అరెస్టైన



నిందితుల గత నేరచరిత్ర, గతంలో ఏమైనా కేసులు నమోదయ్యాయా, బైండ్‌ఓవర్లు ఉన్నాయా అనే అంశాలను కూడా పరిశీలిస్తున్నాం.ఈ కేసులో బాలికల గౌరవం, భద్రత, గోప్యతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. పోక్సో చట్ట నిబంధనలను పూర్తిగా పాటిస్తూ దర్యాప్తు కొనసాగిస్తున్నాం. నిందితులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకునేలా కేసును పకడ్బందీగా దర్యాప్తు చేసి, న్యాయస్థానంలో బలమైన చార్జ్‌షీట్ దాఖలు చేస్తాం అని ఎస్పీ గారు తెలిపారు. ఎంతో చాకచక్యంగా వ్యవహరించి పోలీస్ శాఖ వారు నిందితులను పట్టుకోవడం పట్ల మానవ హక్కుల ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోవాడ ప్రశాంతి విద్యార్థిని తల్లిదండ్రులు అభినందించారు.

# చిన్నాపురం హై స్కూల్ లో నైతిక విలువల సదస్సు...

**మచిలీపట్నం, ఆగస్టు 10**
మచిలీపట్నం దివ్యజ్ఞాన సమాజం ఆల్కట్ లాడ్జి ఆధ్వర్యంలో సోమవారం మచిలీపట్నం నియోజకవర్గం చిన్నాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో నైతిక విలువల విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేశారు. మచిలీపట్నం దివ్యజ్ఞాన సమాజం అధ్యక్షులు సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సమాజం సీనియర్ సభ్యులు పెడన మండల మాజీ విద్యాశాఖ అధికారి కారుమూరి రాజేంద్రప్రసాద్, సంస్థ కార్యదర్శి కొత్తగుండు రమేష్, సంస్థ సభ్యులు రాఘవేంద్రరావు ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు నల్లూరి అనురాధ విద్యార్థులకు పలు అంశాలపై నైతిక విలువలు పై అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో
లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ దివ్యజ్ఞాన సమాజం కొన్ని వందల సంస్థలతో సమాజ శ్రేయస్సు కొరకు మంచిని పెంపొందించడానికి దేశవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. విద్యార్థులు అందరు విద్యార్థి దశనుండే నైతిక విలువలతో పెరగాలని బాలాజీ సూచించారు. ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు అగ్ర పీఠం వేయాలని చట్ట వ్యతిరేక చర్యలకు దూరంగా ఉండాలని బాలాజీ సూచించారు. విద్యార్థినిలకు పోక్సో చట్టం పట్ల అవగాహన కల్పించి ఇటీవల జరిగిన కొన్ని కేసులలో మైనర్లు ఏ విధంగా నేరస్థులుగా మారింది ఉదాహరణలతో తెలియజేశారు. ప్రతి విద్యార్థి తన




జీవితంలో దిశా నిర్దేశం చేసుకొని ఎదగాలని బాలాజీ అన్నారు. కృత్తివెన్ను మండలం చిన్న గొల్లపాలెం లో నిరుపేద కుటుంబంలో జన్మించిన ముత్యాల రాజు తన ప్రతిభతో శీ ఐఏఎస్ సాధించి నేడు ముఖ్యమంత్రి కార్యాలయంలో రాష్ట్రానికి సేవలు అందిస్తున్నారు అని బాలాజీ తెలియజేశారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసం పెంచుకోవాలని, ఆత్మహత్యలకు దూరంగా ఉండాలని బాలాజీ అన్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలిగిన తక్షణమే ఉపాధ్యాయులు తల్లిదండ్రులను దృష్టికి రావాలని బాలాజీ తెలియజేశారు. 18 సంవత్సరాలు నిండకుండా విద్యార్థులు ఎవరు వాహనాలు నడపరాదని బాలాజీ తెలియజేశారు. చిన్నాపురం హైస్కూలు గత నాలుగు సంవత్సరాలుగా అత్యున్నత విద్య ప్రమాణాలతో ముందుందని అందుకు కృషి చేస్తున్న అధ్యాపక బృందం అభినందనీయమని అన్నారు.పెడన మండల విశ్రాంత విద్యాశాఖ అధికారి కారుమూరి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో నైతిక విలువలు తగ్గిపోవటం అత్యంత బాధాకరమని భారతీయ సంస్కృతి




సాంప్రదాయాల ప్రకారం విలువలతో కూడిన జీవితాలను అలవాటు చేసుకోవాలని అన్నారు. విద్యార్థి దశలో సెల్ఫోన్ కు దూరంగా ఉండాలని అవసరం అయితే చదువు కోసం ఉపయోగించుకోవాలని సూచించారు. సంస్థ ప్రధాన కార్యదర్శి కొత్తగుండు శీరమేష్ మాట్లాడుతూ మాట్లాడుతూ తమ సంస్థ విద్యాలయాల్లో కార్యక్రమాలు ఏర్పాటు చేసి నైతిక విలువలతో సమాజాన్ని మంచి మార్గంలో ఉంచడానికి కృషి చేస్తుందని తెలియజేశారు.హైస్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు నల్లరి అనురాధ మాట్లాడుతూ విద్యార్థుల మధ్య నైతిక విలువల కోసం అంతర్జాతీయ సంస్థ చిన్నాపురంలో సదస్సు ఏర్పాటు చేయటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యజ్ఞాన సమాజం సభ్యులు రాఘవేంద్రరావు హై స్కూలు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# గణేష్ ఉత్సవాల అనుమతుల ప్రక్రియను సులభతరం చేయాలి

**జిల్లా కలెక్టర్‌కు హిందూ సమైక్యతా వేదిక ఆధ్వర్యంలో అఖిలపక్ష ప్రతినిధుల వినతి**

**మచిలీపట్నం**
మచిలీపట్నం: రానున్న గణేష్ ఉత్సవాలను భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరుతూ హిందూ సమైక్యతా వేదిక ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, వివిధ హిందూ సంస్థల ప్రతినిధులతో కూడిన ప్రతినిధి బృందం కృష్ణా జిల్లా గౌరవ జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించింది.గణేష్ మండపాల ఏర్పాటుకు సంబంధించి వివిధ ప్రభుత్వ శాఖల నుంచి అనుమతులు పొందే ప్రక్రియ ప్రస్తుతం నిర్వాహకులకు ఇబ్బందికరంగా మారుతున్నందున, సింగిల్ విండో అనుమతి విధానాన్ని మరింత బలోపేతం చేయాలని ప్రతినిధి బృందం కోరింది.ప్రతి మండల స్థాయిలో కాల్ సెంటర్ లేదా ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేసి, గణేష్ ఉత్సవాల నిర్వాహకులకు అవసరమైన మార్గదర్శకాలు, అనుమతుల ప్రక్రియ, సంబంధిత శాఖల సమన్వయాన్ని ఒకే వేదిక ద్వారా అందించాలని



విజ్ఞప్తి చేశారు. దీనివల్ల నిర్వాహకులు వివిధ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా అనుమతులు సులభంగా పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే గణేష్ మండపాల వద్ద భక్తుల కోసం తాగునీరు, పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, విద్యుత్ తదితర కనీస మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అధికార యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఉత్సవాల సమయంలో ఏర్పాటు చేసే గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాలని కూడా ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్‌ను కోరింది. గణేష్ ఉత్సవాలు ప్రజల భాగస్వామ్యంతో జరిగే ఆధ్యాత్మిక,



సాంస్కృతిక కార్యక్రమాలని, ప్రభుత్వం కూడా భక్తులకు అనుకూలమైన వాతావరణం కల్పించే దిశగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా అన్ని రాజకీయ పార్టీలతో పాటు వివిధ హిందూ సంస్థలు సమన్వయంతో కలిసి గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో, సక్రమంగా నిర్వహించేందుకు కృషి చేస్తాయని ప్రతినిధి బృందం తెలిపింది. ఈ కార్యక్రమంలో శ్రీ కూనపురెడ్డి శ్రీనివాస్, శ్రీ దూళిపాల రాము, శ్రీ ప్రసన్నాంజనేయులు, శ్రీ వర్రె రాజశేఖర్, శ్రీ జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం, శ్రీమతి సుభాషిణి, శ్రీమతి లంకిశెట్టి నీరజ, శ్రీమతి శైలత తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలపై ఎమ్మెల్యే బొలిశెట్టికి వినతి

**తాడేపల్లిగూడెం,**
గ్రామ పంచాయతీ,స్వచ్ఛభారత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. సోమవారం ప్రాంతీయ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మరియు స్వచ్ఛభారత్ కార్మికుల యూనియన్,ఏఐటీయూసీ నాయకులు ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కు ఆయన నివాసం వద్ద వినతి పత్రం అందజేశారు.ఈ వినతి పత్రం ద్వారా జీవో నెం.680 ప్రకారం నెలకు రూ. 10 వేలు చెల్లించాలని,పారిశుద్ధ్య కార్మికులుగా గుర్తించి రూ.26 వేలు కనీస వేతనం ఇవ్వాలని,పెండింగ్ జీతాలు వెంటనే విడుదల చేయాలని, గుర్తింపు కార్డులు జారీ చేయాలని, భద్రతా పరికరాలైన గ్లౌజులు,




మాస్కులు,శానిటైజర్లు ఉచితంగా ఇవ్వాలని,పీఫ్,ఈఎస్ఐ కల్పించి, రూ.10 లక్షల ప్రమాద బీమా కల్పించాలని,రాజకీయ వేధింపులు ఆపి,తొలగించిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఎమ్మెల్యే కి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు.వినతి స్వీకరించిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్,కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి జీతాలు పెంచేందుకు కృషి చేస్తానని, ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఓసూరి వీర్రాజు,కళింగ లక్ష్మణరావు,తాటికొండ వాసు,తాడేపల్లి సుబ్బరాజుతదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందించిన సూర్య పీఠం ట్రస్టు:







**గోకవరం ఆగస్టు 10.** ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పువ్వల సూర్య మోహన్: 10-8-26 గోకవరం:చక్కగా చదువుకునే విద్యార్థులకు పేదరికం ఆటంకం కాకూడదనే ఉద్దేశంతో విద్యార్థికి 5000/ చొప్పున 11 మంది పేద విద్యార్థులకు సూర్య పీఠం ట్రస్టు ద్వారా కొత్తపల్లి వాస్తవ్యులు ఈగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పువ్వల సూర్య మోహన్ చేతుల మీదుగా చెక్కులు అందించామన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఫౌండర్ ట్రష్టి తోట సాయిబాబు మాట్లాడుతూ చదువు ద్వారా చక్కటి జ్ఞాన సంస్కారము తత్ ఫలితంగా లోక శాంతి సిద్ధిస్తాయని కావున అన్ని వర్గాల పిల్లలు చక్కగా చదువుకోవాలని చదువుకు పేదరికం ఆటంకం కాకూడదన్నారు. ఈ కార్యక్రమంలో అక్షింతల రాజా,దోసపాటి సుబ్బారావు,కొత్తపల్లి సత్యనారాయణ,కొరిపిల్లి అప్పలస్వామి,పిల్లంగోరు పాపారావు,నంగినీడి రాంబాబు చిటికెల పాండు,దేవిశెట్టి చక్కర్రావు,మార్నీడి రంగబాబు,సుంకర త్రిమూర్తులు,సిద్ధా వాసు తదితరులు పాల్గొన్నారు.

## విలేకరి పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి:

**ఏపీయూ డబ్ల్యూజే డిమాండ్**








**తాడేపల్లిగూడెం, ఆగస్టు 10** విధినిర్వహణలో ఉన్న ప్రైమ్ 9 న్యూస్ ఛానెల్ విలేకరి నాని పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని తాడేపల్లిగూడెం ప్రెస్ క్లబ్,ఏపీయూడబ్ల్యూజే డిమాండ్ చేసింది.ఈ మేరకు తాడేపల్లిగూడెం ఆర్డిఓ,డిఎస్పి, రూరల్ సీఐ లకు సోమవారం వినతిపత్రాలు అందజేశారు. పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని,నిందితులను వెంటనే అరెస్టు చేయాలని నినాదాలు చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ పెంటపాడు మండలం,కస్పా పెంటపాడులో పెట్రోలు బంకు వద్ద కొందరు వ్యక్తులు ఘర్షణ పడుతుండగా విషయసేకరణ నిమిత్తం అక్కడికి వెళ్లిన ప్రైమ్ 9 రిపోర్టర్ చినమిల్లి నాగ వర ప్రసాద్ (నాని )పై దాడి చేయటం,పత్రికా స్వేచ్ఛపై దాడి చేయటమేనని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు లాంటి పత్రికాస్వేచ్ఛను కాపాడుకోవాలని, పాత్రికేయులకు రక్షణ కల్పించాలని కోరారు.విలేఖరి పై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో జిల్లా,రాష్ట్ర స్థాయిల్లో ఏపీయూడబ్ల్యూజే ఉద్యమం చేస్తుందని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి గజపతి వర ప్రసాద్, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలడుగు సతీష్,సిటీ కేబుల్ మేనేజర్ వై.ఎన్.వి రమేష్, వివిధ వార్తాపత్రికలు,టీవీ ఛానళ్లు,యూ ట్యూబ్ ఛానళ్ల విలేకరులు పాల్గొన్నారు.

## తల్లాడలో భారీ ర్యాలీ





**తల్లాడ** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాల నిరసిస్తూ దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు ఎస్కేయం సంయుక్తంగా జరిపార కార్యక్రమానికి పిలుపునిచ్చిన సందర్భంగా తల్లాడలో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ప్రదర్శనగా బస్టాండ్కు చేరుకొని బస్టాండ్ ఎదుట రాస్తారోకో నిర్వహించారు సిపిఎం సిఐటియు రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు పాల్గొన్నాయి అర్ధగంటకు పైగా ట్రాఫిక్ స్తంభించింది రాస్తారోకో చేసిన వారిని ఎస్సై వెంకటకృష్ణ పోలీస్ స్టేషన్కు తరలించారు రైతు సంఘం రాష్ట్ర నాయకులు సేలం పకీరమ్మ జిల్లా నాయకులు సేలం సత్యనారాయణ రెడ్డి డివిజన్ అధ్యక్షులు నల్లమోతు మోహన్రావు సిఐటియు జిల్లా నాయకులు సత్తెనపల్లి నరేష్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పులి కృష్ణయ్య సిఐటియు మండల నాయకులు షేక్ మస్తాన్ చిర్రా లింగయ్య ఆశ వర్కర్స్ సీనియర్ నాయకులు తాళ్ల రాణి గుడిపల్లి కృష్ణ దాడిపల్లి నరేష్ ట్రాన్స్పోర్ట్ నాయకులు దూళ్ల ప్రభాకర్ కళ్యాణం కృష్ణయ్య మన్నేపల్లి రామారావు వాయినాలు రామలింగేశ్వర చల్ల నాగేశ్వరరావు షేక్ నమ్మేసాయ జీవరత్నం సురేష్ తదితరులు పాల్గొన్నారు,

## తల్లాడ వీడీసీ చైర్మన్ రెడ్డెం రామకృష్ణారెడ్డిని సన్మానించిన స్నేహితులు..



తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధి కమిటీ చైర్మన్ రెడ్డెం రామకృష్ణారెడ్డిని తన తోటి పదవ తరగతి విద్యార్థులు సన్మానం చేశారు. సోమవారం నారాయణపురంలోని ఆయన నివాసం వద్ద పూర్వ విద్యార్థులు ఒక్కటై రామకృష్ణారెడ్డి దంపతులను శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమతో కలిసి చదివిన స్నేహితునికి ఈ పదవి రావడం సంతోషంగా ఉందన్నారు. ఆయన ఆధ్వర్యంలో గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు జమలయ్య, ఉదయశ్రీ, శ్రీనివాసరావు, రమేష్, భాస్కర్ రావు, శివరామచంద్రమూర్తి, వెంకటేశ్వర్లు, రవి, అజయ్ కుమార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కో-కో లో రన్నరప్ గా నిలిచి రాష్ట్రానికి ఎంపిక

అమరావతి ట్రోఫీలో లక్కవరం విద్యార్థులు మెరుపులు

**జంగారెడ్డిగూడెం, ఆగస్టు 10**
మండల పరిధిలోని లక్కవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు క్రీడా రంగంలో రాణించి పాఠశాలకే కాకుండా చింతలపూడి నియోజకవర్గానికి గర్వకారణంగా నిలిచారు. ఇటీవల జిల్లా స్థాయిలో ఏలూరు లో జరిగిన అమరావతి ఛాంపియన్ ట్రోఫీ క్రీడా పోటీల్లో చింతలపూడి నియోజకవర్గం నుండి పాల్గొన్న లక్కవరం జెడ్పీహెచ్ స్కూల్ విద్యార్థులు కో-కో క్రీడలో అద్భుత ప్రతిభ కనబరిచారు.
ఈ పోటీల్లో పాఠశాలకు చెందిన 8 మంది విద్యార్థులు పాల్గొని ద్వితీయ స్థానాన్ని సాధించారు. వీరి విజయంతో పాటు జె. అన్విత, వై. యామిని, వి. గణపతి అనే ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు



ఎంపికయ్యారు. విద్యార్థులను అత్యంత క్రమశిక్షణతో, పట్టుదలతో తర్ఫీదునిచ్చిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు కె. లక్ష్మణ్ మరియు డి. రాముల కృషి ఈ విజయానికి ప్రధాన కారణమని ప్రధానోపాధ్యాయులు జి. దుర్గారావు తెలిపారు.
ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జి దుర్గారావు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ దల్లి దుర్గారావు, ఉపాధ్యాయ బృందం విజేతలైన విద్యార్థులను మరియు వారికి శిక్షణనిచ్చిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించి, రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా ఇదే ఉత్సాహంతో పాల్గొని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.
గ్రామీణ ప్రాంత పాఠశాల నుండి ఇంతటి ప్రతిభను చాటిన విద్యార్థులను స్థానికులు అభినందిస్తున్నారు.

# అధికారంలో ఉన్నప్పుడు వైసీపీ నాయకులకు రైతులు గుర్తుకు రాలేదా..

టీడీపీ సీనియర్ నాయకులు పిన్నెంటి రత్తయ్య

**కృతివెన్ను అగస్ట్ 10**
యిప్పుడు ముసలి కన్నీరు కార్చిన రైతులు నమ్మే పరిస్థితి లేదు మిమ్మల్ని, రాజధాని కోసం భూములిచ్చిన రైతులు ధర్నా చేసినప్పుడు మీరేం అయ్యారు.
అధికారంలో ఉన్నప్పుడు రైతుల పట్టాదారు పాసు పుస్తకాలపై మీ బొమ్మలు వేసుకుని శునకానందం పొందినది మర్చిపోయారా, కోట్లాది రూపాయలు ప్రజల డబ్బులు ఖర్చు చేసి సరిహద్దు రాళ్లపై మీ ఫొటోలు వేసుకున్నది మర్చిపోయారా.....
మీ పాలనలో పెడన రూరల్ మండలం కరోనా వల్ల అశ్రువులు కోల్పోయిన ఒక జడ్జి మాత్మమూర్తి తమ వ్యవసాయ భూమిని లాక్కొవద్దని, వైసీపీ నాయకుల దౌర్జన్యం పై రోజుల తరబడి పొలంలో యేంద్రుమ్ డబ్బాతో కూర్చుని ఏడ్చింది అప్పుడు మీరేమై పోయారు.......
మీరు అధికారంలో ఉండగా కంచడం గ్రామంలో మీ వైసీపీ నాయకుడు తనకున్న సొసైటీ పదవిని అడ్డుపెట్టుకుని, రైతులకు తెలియకుండా వాళ్ళ భూమి కాయితాలు నకళ్ళు పెట్టి లోన్లు తెచ్చుకున్న విషయం తెలుసుకుని, గ్రామంలో రైతుల పోరాటానికి మీరు మద్దతు తెలిపారా.....
గూడూరు మండలం తుమ్మలపాలెం గ్రామంలో పిల్లల చదువుల కోసం విజయవాడ లో తాత్కాలిక నివాసం ఏర్పాటు చేసుకున్న ఓ కుటుంబం వ్యవసాయ భూమిలో మినుము పంటను ధ్వంసం చేసి మరి పగలు, రాత్రి టిప్పర్ లు పెట్టి మీ నాయకులు మట్టి అమ్ముకుంటుంటే..... అధికారుల చుట్టూ తిరిగి, తిరిగి కళ్ళు వాచేలా ఏడ్చినా ఆకుటుంబానికి మీరు అండగా నిలబడి తొలకాలు ఆపించారా.... ఏ వీళ్లంతా రైతులు కాదా అప్పుడు మీరు అధికారంలోనే ఉన్నారుగా ఎందుకు వీళ్ళ తరపున దీక్షలు చెయ్యలేదు.....
జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పదవి తీసుకున్నాక మిమ్మల్ని పెడన ఇంచార్జ్ చేసే వరకు ఈ మధ్య రెండున్నర సంవత్సరాలలో ఎన్ని పనులు జిల్లా పరిషత్ నిధులతో పెడన నియోజకవర్గంలో చేశారు మీరు......
మీరు అధికారంలో ఉండగా కృత్తివెన్ను మండలంలో వడగండ్ల వానలు పడి, చేతికి వచ్చిన పంట మొత్తం నాశనం అయ్యి రైతులు యిబ్బంది పడుతుంటే, అప్పటి కలెక్టర్, మంత్రి పేర్ని నాని,మీ ఏం ఎల్ ఏ జోగి రమేష్ వచ్చి ఏరియల్( ఫీల్డ్) విజిట్ చేసి రైతులను ఆదుకుంటాం, అన్ని రాసుకుంటున్నాం అని పెద్ద ఊక దంపుడు ఉపన్యాసం యిచ్చారు, ఆ నిధులు ఏమయ్యాయి. ఒక్క రైతును ఆదుకోకుండా వచ్చిన ఫండ్ ఏం చేశారు.... అప్పుడు మీరు జడ్పీ చైర్ పర్సన్ కదా మీరైనా రైతుల నిధుల గురించి ఎందుకు నోరు తెరవలేదు, మీకు ఇంచార్జ్ వచ్చేవరకు మండలంలో రైతులని ఎందుకు కలవలేదు......
మీ శిబిరాల్లో పదిమంది నిరుద్యోగ చదువుకున్న యువత గాని, పదిమంది రైతులు గాని కూర్చొనప్పుడే అవి అట్టర్ ఫ్లాప్ అయ్యాయి, మీరా మళ్ళీ దీక్ష చేస్తామని మాకు అల్టిమెటం యిచ్చేది......
ప్రకృతి కరుణించక ప్రపంచం గడ గడ లాడి పోతుంటే ఎవరైనా తలవంచాల్సిందే ఇలాంటి పరిస్తితిలు వస్తాయని మా అధినాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు గారు ముందు చూపుతో ఆనాడే పట్టిసీమ ప్రాజెక్టు నిర్మించటం జరిగింది అదే ఈరోజు మనకు జీవనాదారం లేకుంటే మన పరిస్తితి ఊహించుకోలేని పరిస్తితి ఇంత వర్షాభావ పరిస్తితి ఉన్నప్పటికి పట్టిసీమ ద్వారా శివారు వరకు నీరు అందించకలుగుతున్నాం (2014,2019) లో పోలవరం పనులు డెబ్బై ఒకటి శాతం పూర్తైనా 2019 లో ఒక్క ఛాన్స్ అని ప్రజలను నమ్మించి పోలవరం ధ్వంసం చేసారు అదే పోలవరం పూర్తైనట్టైతే ఈరోజున రైతులకు ఈ పరిస్తితి వచ్చేది కాదు ఈ దీక్షలు కేవలం మీ పార్టీ ఉనికి కోసం అని ప్రజలు అందరికి తెలుసు, మీరు అధికారంలో ఉన్నప్పుడు ప్రాజెక్టుల్లో నీరు ఉన్నా కూడా రైతులకు నీరు అందించలేని పరిస్తితి మీది ఇప్పుడు ప్రపంచం మొత్తం సూపర్ ఎల్ నినో తో తీవ్ర వర్షాభావ పరిస్తితి తో సతమతమౌతుంటే రాజకీయ లబ్ది కోసం దొంగ దీక్షలు ఎందుకో అందుకే ఎన్ని దీక్షలు చేసిన, వ్రతాలు చేసిన, పూజలు చేసిన మీ ఒక్క ఛాన్స్ అయిపోయింది. మీకు మళ్ళీ జీవితంలో అధికారం రాదు......
మా నాయకుడు రాజకీయ ప్రస్థానం ముగిసిపోయిందని



అని పెద్ద, పెద్ద స్టేట్మెంట్ లు మీరిస్తుంటే.... మీ సొంత మండలంలో నుండి వైసీపీ నాయకులు భారీగా మా పార్టీలో చేరుతున్నారు. అది మా నాయకుడు మీద ఉన్న అపారమైన నమ్మకం , సిట్టింగ్ శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ రాజకీయ చాణుక్యం..... ఇంతకు 2029లో మీకు సీటు ఉంటుందో మళ్ళీ పక్కన పెడతారో అది చూసుకోండి మీరు చరిత్రహీనులు కాకుండా చూసుకోండి తర్వాత ఉత్తర కుమార ప్రగల్భాలు పలకొచ్చు అని కృత్తివెన్ను మండల టీడీపీ సీనియర్ నాయకులు పిన్నెంటి రత్తయ్య వైసీపీ నాయకులకు ఘటైనా కౌంటర్ పంపారు.చివరిగా అందరికి నా మనవి మనమంతా ఒకటే ఆశిద్దాం మంచి వర్షాలు పడాలని ఆశిద్దాం.రైతులందరూ బాగుండాలని భగవంతుణ్ణి కోరుకుందాం రైతులతో రాజకీయాలు వద్దండి.

# విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలి

నారాయణ ఈ టెక్నో ప్రిన్సిపాల్ ఎం. రాంబాబు

**పోలవరం** కొవ్వూరు మూడు డాబాలవీధిలో నారాయణ ఈ టెక్నో స్కూల్ నందు జూలై 15వ తేదీన జరిగిన,ఎలక్షన్ సంబంధించిన ఇన్వెస్టిచర్ సెర్మనీ నిర్వహించడం జరిగింది. ప్రిన్సిపల్ ఎం. రాంబాబు విద్యార్థులని అభినందించారు హెడ్బాయ్ బి జ్ఞాన చరణ్ దుర్గ,హెడ్ గర్ల్ కే హేమ, డిప్యూటీ హెడ్ బాయ్ హరి రామ ఆదిత్య, డిప్యూటీ హెడ్ గర్ల్ ఎస్ హన్సిని , జూనియర్ హెడ్ బాయ్ భవ్యంత్, జూనియర్ హెడ్ గర్ల్ సనంద ఎంపిక అయ్యారు ఈ సందర్భంలో చీఫ్ గెస్ట్ మండల విద్యాధికారి శాంసన్ మరియు సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ వినోద్ , రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు తీసుకున్న కేశవరపు ఆదిశేషులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో చదువుతోపాటు న్యాయకత్వపు విలువలు పెంపొందించుకోవాలని ఇటువంటి కార్యక్రమాలను ఏర్పాటు చేసిన పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. నీట్ లో 731 వ ర్యాంక్ సాధించిన కే అమృత హాసిని,ఏం బి బి ఎస్ 4వ ఇయర్ చదువుతున్న కే బాల ఆదిత్య అని పూర్వ విద్యార్థులు అయిన అన్నాచెల్లెళ్లను అభినందించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎం రాంబాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అతిధులతో పాటు డీజీఎం పి రామిరెడ్డి , ఆర్ ఐ బి సురేష్ కోఆర్డినేటర్ బి కిరణ్ కుమార్





ప్రైమరీ కోఆర్డినేటర్ బి సాహిత్య ,అకాడమిక్ డీన్ఏ.కనకదుర్గ ,ప్రైమరీ వైస్ ప్రిన్సిపల్ ఎస్ వేణు ,హై స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ జి రోజా, ఎం శివకుమారి ,ఏవో రాజేష్ లైఫ్ స్కిల్స్ ట్రైనర్ నితిన్ మరియు ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర బృందం పాల్గొన్నారు. నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ ఎం రాంబాబు మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు కొత్తగా ఎన్నికైన స్టూడెంట్స్ సభ్యులకు బ్యాడ్జిలను పెట్టి వారిచే ప్రతిజ్ఞ చేయించారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పోటీ ప్రపంచంలో చిన్నారులను తల్లిదండ్రులు కేవలం ఇంటికే పరిమితం చేస్తున్నారని అది సరైన పద్ధతి కాదన్నారు. జీవితంలో విద్యతోపాటు అన్ని రంగాలలో ప్రవీణ్యత ఉన్నప్పుడే పిల్లలు రాణించగలుగుతారన్నారు. చిన్నప్పటి నుంచే పిల్లలకు ఏ రంగంలో ఆసక్తి ఉందో తెలుసుకొని అందులో తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ సాంస్కృతి సంప్రదాయాలను తెలియజేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉందన్నారు. జీవితం యాంత్రిక మయమైందని చిన్నపిల్లవాడి నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరూ మీతో ఒక ఒత్తిడితో కాలాన్ని వెల్లదిస్తున్నారని అన్నారు. పిల్లలు చదువుతోపాటు లోకజ్ఞానాన్ని తెలుసుకోవాలని అప్పుడే సరైన నిర్ణయాలు తీసుకోగలుగుతారని అన్నారు. ప్రతి విద్యార్థిలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి భావి భారత పౌరులుగా తీర్చిదిద్ది దేశానికి అందజేసేందుకు ఉపాధ్యాయులకు కృషి చేయాలన్నారు. విద్యార్థులు బాగా చదువుకుంటూ తమకు అప్పజెప్పిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలని సూచించారు.

## డాక్టర్ రాఘవేంద్రరావు కి ఘన సత్కారం

**అమలాపురం,** పి .గన్నవరం మూడు నెలల కాలంలో 378 ఆర్థోపెడిక్ ఆపరేషన్లు చేసి, సంబంధిత ఉన్నతాధికారుల ద్వారా ప్రశంసా పత్రాలు అందుకున్న పి.గన్నవరం సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరిండెంట్, ఆర్థోపెడిక్ సర్జన్ యు.రాఘవేంద్రరావును వై.కొత్తపల్లికి చెందిన వేణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సత్కరించారు. సిహెచ్సిలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ రాఘవేంద్రరావును ఎస్సై ఈ నరసింహమూర్తి, అంబాజీపేట సొసైటీ మాజీ చైర్మన్ గణపతి వీరరాఘవులు, వేణి ఫౌండేషన్ చైర్మన్ నల్లా గంగా ఈశ్వరరావు, గౌరవ అధ్యక్షులు నల్లా పెద కాపు , అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ భీమాల వెంకటేశ్వరరావు, తదితరులు సాలువా తో ఘనంగా సత్కరించారు. వారితోపాటు ఆసుపత్రి డైరెక్టర్ కోట రాజేంద్రప్రసాద్ గుడాల సంపద రావు తదితరులు



రాఘవేంద్రరావును సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు తోలేటి పార్థసారథి తోలేటి సుబ్బారావు తోరం సింహాచలం జగతా ప్రసాదు కొర్లపాటి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు

## వేణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ



ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పి.గన్నవరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీలకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, వారి సహాయకులు కలిపి సుమారు 250 మందికి వేణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తణుకుకు చెందిన తోట రవి కుమారులు తోట హరీష్, తోట హరికృష్ణ సహకారంతో పౌష్టికాహారం అందించారు.అదేవిధంగా సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో గర్భిణీలకు పాలు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాఘవేంద్రరావు, ఎస్సై ఈ. నరసింహమూర్తి, అంబాజీపేట సొసైటీ మాజీ చైర్మన్ గణపతి వీరరాఘవులు, వేణి ఫౌండేషన్ చైర్మన్ నల్లా గంగా ఈశ్వరరావు, గౌరవ అధ్యక్షుడు నల్లా పెదకాపు, అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ భీమాల వెంకటేశ్వరరావు, ఆసుపత్రి డైరెక్టర్ కోట రాజేంద్రప్రసాద్, గుడాల సంపదరావు, నాయకులు తోలేటి పార్థసారథి, తోలేటి సుబ్బారావు, తోరం సింహాచలం, జగతా ప్రసాద్, కొర్లపాటి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పెడన పట్టణంలో రైతుల సాగునీటి కోసం నిరసన ర్యాలీ..

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు...




**పెడన ఆగస్టు** పోలీస్ ఆంక్షలను తిరస్కరించి కొనసాగిన నిరసన ర్యాలీ.పోలీస్ సోకస్ నోటీసులు ఇచ్చినా కూడా ఆగని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.పెడన పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు పెడన నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ శ్రీ ఉప్పాల రాము గారి ఆధ్వర్యంలో రైతుల సాగునీటి కోసం భారీ నిరసన ర్యాలి కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది..ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా జడ్పీ చైర్ పర్సన్ శ్రీమతి ఉప్పాల హారిక గారు మరియు రైతులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

## ఆరోగ్యకరదీపిక మరియు గోడపత్రికనుఆవిష్కరణ

కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ చేతుల మీదుగా



**మచిలీపట్నం ఆగస్టు** స్థానిక మచిలీపట్నం కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నాడు, కలెక్టర్ బాలాజీ చేతుల మీదుగా, ఏ పి ఎస్ ఏ సి ఎస్ వారు, హెచ్ఐవి పై సేవల గురించి, ప్రచురించిన, ఆరోగ్యకరదీపిక మరియు గోడపత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలని, అదేవిధంగా ప్రతి ఒక్కరూ తమ యొక్క హెచ్ఐవి స్థితిని తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణాజిల్లా వైద్యాధికారి డాక్టర్ దయాకర్ మాట్లాడుతూ ఏ పి ఎస్ ఏ సి ఎస్ సహకారంతో కృష్ణాజిల్లాలో అమలు చేయుచున్న ఇంటెన్సీఫైడ్ ఐ ఈ సిసేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తద్వారా హెచ్ఐవి పై అవగాహన పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా లెప్రసీ ఎయిడ్స్ టిబి అధికారి డాక్టర్ అంబటి వెంకట్రావు మాట్లాడుతూ హెచ్ఐవి పై అవగాహనతో, హెచ్ఐవి రాకుండా జాగ్రత్తలు తీసుకొని మంచి ఆరోగ్యం కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కృష్ణాజిల్లా క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ పి కిరణ్, క్లస్టర్ ప్రీవియషన్ ఆఫీసర్ కాలింగ్ రవి కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## జనంలోకి కూటమి సంక్షేమం!

కొత్తపేట గ్రామంలో ఘనంగా 'డోర్ టు డోర్' కార్యక్రమం.



**అనంతగిరి,ఆగస్టు** అరకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, ఏపీఎస్ఆర్టీసీ జోనల్ చైర్మన్ ఆదేశాల మేరకు అనంతగిరి మండలం గుమ్మకోట పంచాయతీ పరిధిలోని కొత్తపేట గ్రామంలో 'డోర్ టు డోర్' (ఇంటింటికీ కూటమి) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మజ్జి.భీమరాజు,మూడు పంచాయతీల యూనిట్ ఇంచార్జ్ . సన్యాసిదేముడు కలిసి పాల్గొన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా,ప్రభుత్వం సాధించిన ప్రగతిని,అమలు చేసిన సంక్షేమ పథకాలను వారు ప్రజలకు క్లుప్తంగా వివరించారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి పథకాల వివరాలను తెలియజేశారు.ఈ పర్యటనకు సంబంధించిన వివరాలను,లబ్ధిదారులతో దిగిన ఫోటోలను పార్టీ నిబంధనల ప్రకారం ఆన్లైన్ యాప్ ద్వారా విజయవంతంగా అప్లోడ్ చేసి అప్రూవల్ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పిఠాపురంలో రోడ్లకు మహర్దశ

**కాకినాడ, ఆగస్టు 10,**
ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గాన్ని దేశంలోనే ఒక ఆదర్శవంతమైన మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా నియోజకవర్గవ్యాప్తంగా పల్లెల నుంచి పట్టణాల వరకు మౌలిక వసతుల కల్పనకు, ముఖ్యంగా రహదారుల పునర్నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. కేవలం రోడ్ల నిర్మాణం, మరమ్మతుల కోసమే ఏకంగా రూ. 200 కోట్లకు పైగా నిధులను వెచ్చించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, సాస్కి, రోడ్లు భవనాల శాఖ, పంచాయతీరాజ్ శాఖల భాగస్వామ్యంతో మొత్తం 307 కిలోమీటర్ల మేర నూతన రహదారుల నిర్మాణ ప్రణాళికలు రూపొందించారు. ఇప్పటికే రూ. 100 కోట్ల అంచనా వ్యయంతో 152 కిలోమీటర్ల మేర 611 రోడ్ల నిర్మాణ పనులు విజయవంతంగా పూర్తయ్యాయి. నిర్ణీత లక్ష్యంలో దాదాపు 80 శాతం పనులు పూర్తి కావడంతో పిఠాపురం నియోజకవర్గంలో రవాణా వ్యవస్థ రూపురేఖలు మారిపోయి గ్రామాల్లో కొత్త కళ సంతరించుకుంది. రహదారుల నిర్మాణంలో ప్రజల, రైతులు, మత్స్యకారుల అవసరాలను ప్రాతిపదికగా తీసుకున్నారు. దశాబ్దాలుగా తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్న ఉప్పాడ తీరప్రాంత మత్స్యకారుల కోసం ప్రత్యేకంగా జెట్టీకి వెళ్లే మార్గంలో గ్రావెల్ రోడ్డును నిర్మించి వారి రవాణా కష్టాలను తీర్చారు. అంతేకాకుండా సముద్ర కోత వల్ల ఇళ్లను కోల్పోయిన మాయాపట్నం మత్స్యకారులకు సుబ్బంపేట సమీపంలో కల్పించిన కొత్త మాయాపట్నం పునరావాస కాలనీలో 13 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ రూ. 1.52 కోట్లతో 1.5 కిలోమీటర్ల సీసీ రోడ్లు, 2.8 కిలోమీటర్ల డ్రెయినేజీ వ్యవస్థను ఏర్పాటు చేశారు. కొత్తసూరాడపేట పునరావాస కాలనీకి సైతం రూ. 93 లక్షలతో 1.6 కిలోమీటర్ల సిమెంటు రోడ్లు నిర్మించి, ప్రధాన రహదారికి అనుసంధానం చేశారు. తుపాన్ల ధాటికి పూర్తిగా కొట్టుకుపోయిన యు.కొత్తపల్లి మండలంలోని అమరవిల్లి-రామన్నపాలెం బీచ్ రోడ్డును రూ. 88 లక్షలతో పునర్నిర్మించడం ద్వారా వేలాది మంది ప్రజలకు, స్థానిక బషీర్ బీబీ ఆలయ దర్శనానికి వెళ్లే భక్తులకు మార్గం



సుగమమైంది. సెజ్ పరిధిలో ఉండి ఏళ్ల తరబడి అభివృద్ధికి దూరమైన ముమ్మడివారిపాడు గ్రామానికి రూ. 79.70 లక్షలతో శాశ్వత రహదారిని అందుబాటులోకి తెచ్చారు. కొత్తపల్లి గ్రామంలో ప్రజల చిరకాల కోరికైన శ్మశాన వాటిక దారిని రూ. 26.30 లక్షలతో సీసీ రోడ్డుగా మలిచారు. కొండెవరం గ్రామ పరిధిలోని పిఠాపురం-ఉప్పాడ ఆర్ అండ్ బీ రోడ్డును రూ. 1.22 కోట్ల ఉపాధి నిధులతో పవన్ కళ్యాణ్ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించారు. మరోవైపు దశాబ్దాలుగా గుంతలమయమై నరకప్రాయంగా మారిన గొల్లప్రోలు మండలం వెన్నెపూడి జీఎన్టీ ప్రధాన రహదారిని రూ. 85 లక్షలతో, గొల్లప్రోలు-తాటిపర్తి పుంత రోడ్డును రూ. 1.46 కోట్లతో పునర్నిర్మించి రైతులకు, ప్రయాణికులకు ఊరటనిచ్చారు. చిత్రాడ గ్రామంలోని ఈబీసీ కాలనీ వాసుల కోసం రూ. 3 కోట్లతో సీసీ రోడ్లు, ఆధునిక డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టడంతో పాటు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల భద్రతకై రూ. 50 లక్షలతో ప్రహరీ గోడను నిర్మించారు. వ్యవసాయ రంగ సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ 'పల్లెపండుగ 2.0' ద్వారా పంట పొలాల మధ్య ఉన్న డొంక రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. పి.రాయవరం, బి. ప్రత్తిపాడు గ్రామాల్లో కోటి రూపాయలకు పైగా వెచ్చించి 3 కిలోమీటర్ల మేర నిర్మించిన గ్రావెల్ రోడ్లు దాదాపు 200 ఎకరాలకు పైగా వ్యవసాయ భూములకు మెరుగైన రవాణా సదుపాయాన్ని కల్పించాయి. అభివృద్ధి పనులపై నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. ప్రస్తుతం పురోగతిలో ఉన్న 70 కిలోమీటర్ల పెండింగ్ రోడ్డు పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రహదారుల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని, అధికారులు నిరంతరం పర్యవేక్షణ జరపాలని స్పష్టం చేశారు

# జనాలు ఓట్లు రాలుస్తాయా.....

**విజయవాడ, ఆగస్టు 10,**
వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి పర్యటనలు ఎప్పుడూ రాజకీయంగా చర్చనీయాంశంగానే మారుతుంటాయి. ఆయన ఎక్కడికి వెళ్లినా పెద్ద ఎత్తున ప్రజలు కనిపించడం సహజమే. గతంలో పార్టీ నాయకులు ప్రత్యేకంగా జనసమీకరణ చేపట్టేవారనే విమర్శలు వినిపించేవి. అయితే ఇప్పుడు పరిస్థితి మారిందని వైసీపీ నాయకులు చెబుతున్నారు. జగన్ పర్యటనలకు ప్రజలు స్వచ్ఛందంగా వస్తున్నారని, ఎవరినీ ప్రత్యేకంగా తీసుకురావాల్సిన అవసరం లేదని వారు వాదిస్తున్నారు. ఇటీవల శ్రీకాకుళం తూర్పుగోదావరి జిల్లాల్లో జరిగిన పర్యటనల్లో కనిపించిన జనసందోహాన్ని ఇందుకు ఉదాహరణగా చూపిస్తున్నారు. అయితే ఈ పరిస్థితిని మరో కోణంలో కూడా రాజకీయ విశ్లేషకులు పరిశీలిస్తున్నారు. పెద్ద ఎత్తున జనాలు రావడం రాజకీయంగా బలం చూపించినా, భద్రతా పరంగా మాత్రం సవాళ్లు పెంచుతుందని వారు అభిప్రాయపడుతున్నారు. భారీగా ప్రజలు చేరడం వల్ల తొక్కిసలాటలు, ఆస్తి నష్టం లేదా అనుకోని ఘటనలు జరిగే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. అలాంటి సంఘటనలు భవిష్యత్తులో రాజకీయంగానే కాకుండా చట్టపరంగానూ ఇబ్బందులు తీసుకురావచ్చని అంచనా వేస్తున్నారు. ఇటీవల తూర్పుగోదావరి జిల్లాలో జరిగిన పర్యటన సందర్భంగా ఒక మహిళకు చెందిన దుకాణం దెబ్బతినడం, పొగాకు బేళ్లపై కొందరు ఎక్కి తొక్కడం వంటి ఘటనలు చర్చకు వచ్చాయి. అలాగే శ్రీకాకుళం జిల్లాలో మహిళా ఎస్సై విధులు నిర్వహిస్తున్న సమయంలో జరిగిన తోపులాట కూడా వివాదాస్పదమైంది. ఈ సంఘటనలకు సంబంధించిన వీడియోలు, వివరాలను అధికార వర్గాలు ప్రత్యర్థి పార్టీ నాయకులు నమోదు చేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. గతంలో గుంటూరు జిల్లాలో జరిగిన మరో ఘటన కూడా తరచూ ప్రస్తావనకు వస్తోంది. ఒక పార్టీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించేందుకు జగన్ వెళ్లిన సమయంలో జరిగిన రద్దీలో మరో కార్యకర్త వాహనం కింద పడి ప్రాణాలు కోల్పోయిన సంఘటనపై కేసు నమోదైంది. ఇలాంటి సంఘటనలు రాజకీయ కార్యక్రమాల్లో భద్రత ఎంత ముఖ్యమో గుర్తు చేస్తున్నాయి. ఇదే తరహా ఘటనలు దేశంలోని ఇతర రాష్ట్రాల్లో కూడా చోటుచేసుకున్నాయి. తమిళనాడులో విజయ్ నిర్వహించిన భారీ ర్యాలీ సందర్భంగా తొక్కిసలాట జరిగి పలువురు ప్రాణాలు కోల్పోయిన విషయం దేశవ్యాప్తంగా చర్చకు వచ్చింది. అలాగే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర సమయంలో కూడా భారీ జనసందోహం కారణంగా కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయి. బీహార్ లో ప్రశాంత్ కిశోర్ పాదయాత్ర సందర్భంగా భద్రతా సమస్యలు వెలుగులోకి వచ్చాయి. ఈ పరిణామాల నేపథ్యంలో రాజకీయ సభలు, ర్యాలీలు, పాదయాత్రల నిర్వహణలో భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే కార్యక్రమాలపై ప్రభుత్వం, పోలీసులు మరింత అప్రమత్తంగా వ్యవహరించే అవకాశముంది. భవిష్యత్తులో జగన్ చేపట్టే పాదయాత్ర లేదా ఇతర భారీ కార్యక్రమాలకు అనుమతులు, భద్రతా నిబంధనల విషయంలో మరింత కఠినమైన షరతులు విధించే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రాజకీయ బలం చూపించడమే కాకుండా ప్రజల భద్రతను కాపాడటం కూడా అన్ని పార్టీల ప్రధాన బాధ్యత అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**జైలు కెళ్తే టిక్కెట్ గ్యారంటీ**

వైసీపీలో ఇపుడు కొత్త చర్చ సాగుతోంది. పార్టీ కోసం జనంలో ఉండి పోరాడామని ఎవరు చెప్పినా దానికి అధికారిక పత్రం ఏమి ఉంటుంది అన్నదే అంతా అనుకుంటారు. అదే ఏదో విధంగా జనంలోకి వచ్చి పోరాటాలు చేస్తే ఆ మీదట ఎటూ పోలీసులు కేసు కడతారు, అలా అరెస్టు అయి జైలు పాలు అయితే అది నేరుగా అధినాయకత్వం దృష్టిలోకి వెళ్తుందని తప్పకుండా అలాంటి వారికే టికెట్ దక్కుతుందని అంటున్నారు. వైసీపీలో ఈ అరెస్టులు జైళ్ళు ఇలా ఎంతో మంది నాయకులు గత రెండేళ్ళుగా ఎదుర్కొంటూ వచ్చారు, ఇపుడు మరింత మంది జైలులో ఉన్నారు, ఇంకొంతమంది జైలుకు వెళ్ళే బాటలో ఉన్నారని అంటున్నారు. వైసీపీ నేతలు ఎవరైనా అరెస్టు అయితే ఆ పార్టీ అధినాయకత్వం నుంచి భారీ రియాక్షన్ వస్తోంది. నేరుగా జగన్ ట్వీట్ చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం మీద విమర్శలు కూడా అందులో చేస్తున్నారు. అంతే కాదు వారికి పరామర్శలు ఆ మీదట భారీ ప్రచారం వంటివి వెంటవెంటనే జరిగిపోతున్నాయి. ఇటీవల కాలంలో చూసుకుంటే శ్రీకాకుళం జిల్లాలో మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు అరెస్టు అయితే జగన్ పరామర్శకు జైలు దాకా వెళ్ళి వచ్చారు. ఆ తరువాత కర్నూలు జిల్లాకు చెందిన ఎమ్మెల్యే విరూపాక్షని అరెస్టు చేశారు. ఇపుడు శ్రీకాకుళంలో ఆముదాలవలస ఇంచార్జి చింతాడ రవి కుమార్ ని అరెస్టు చేశారు. దీంతో వైసీపీ నేతలు అంతా ఆయనకు సంఘీభావం ప్రకటించారు. అధినాయకత్వం కూడా దీని మీద ఘాటుగా స్పందించింది. ఆముదాలవలస అంటే మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం అందరికీ గుర్తుకు వస్తారు. అలాంటి చోట 2024 ఎన్నికల తరువాత వైసీపీ అధినాయకత్వం చేసిన మార్పులలో భాగంగా యువ నేత అయిన చింతాడ రవికుమార్ కి ఇంచార్జి బాధ్యతలు అప్పగించింది. ఆయన నాటి నుంచి పార్టీని యాక్టివ్ గా చేస్తున్నారు. జగన్ తాజా శ్రీకాకుళం పర్యటనలో ఆయన భారీ జనాలతో తరలి వచ్చారు. ఈ సందర్భంగానే మహిళా ఎస్సైతో జరిగిన గొడవలో ఆయనను అరెస్టు చేశారు. ఇక ఇపుడు ఆయనకు ఆముదలవలస టికెట్ ఖరారు అయినట్లే అని అంటున్నారు. మరో వైపు భూ కబ్జా ఆరోపణల మీద మాజీ స్పీకర్ కుటుంబం ఇబ్బందులు పడుతోంది. దాంతో కూడా చింతాడ రవి కుమార్ కి కలసి వచ్చింది అని అంటున్నారు.

# రాష్ట్రంలో కొత్త జిల్లా పరిషత్‌లు

**విశాఖపట్టణం, ఆగస్టు 10,**
కొత్త జిల్లా పరిషత్‌లను ఏర్పాటు చేసేందుకు ఏపీ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాలలో కొత్త జిల్లా పరిషత్‌లు ఏర్పాటు చేసే ఆలోచనలో ఉంది. ప్రస్తుత జిల్లా పరిషత్‌ల పదవీకాలం ఈ నెలాఖరుతో ముగియనుంది. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే కొత్త జిల్లా పరిషత్‌లు ఏర్పాటు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలిసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో కొత్త జిల్లా పరిషత్‌లు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఈ నెలాఖరు నాటికి ప్రస్తుత జిల్లాపరిషత్ సభ్యుల పదవీకాలం పూర్తి కానుంది. ఈ నేపథ్యంలో పదవీకాలం పూర్తి అయిన తర్వాత కొత్త జిల్లాపరిషత్‌లు ఏర్పాటు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. కొత్త జిల్లా పరిషత్‌ల ఏర్పాటుపై రాష్టంలోని అన్ని జిల్లా పరిషత్ సీఈవోలతో ప్రభుత్వం సమావేశం కానుంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే, రాబోయే నెలల్లో కొత్తగా ఏర్పడిన జిల్లాల్లో కొత్త జిల్లా పరిషత్‌లను ఏర్పాటు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలిసింది. వైసీపీ ప్రభుత్వం జిల్లా పరిషత్ ఎన్నికల తర్వాత, 2022 ఏప్రిల్‌లో కొత్త జిల్లాలను ఏర్పాటు చేసింది. అయితే, పరిపాలనాపరమైన ఇబ్బందులను నివారించడానికి, అప్పటికే ఎన్నికైన జిల్లా పరిషత్ మండళ్లు.. ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన తమ కార్యకలాపాలను కొనసాగించాయి. కొత్తగా ఏర్పడిన జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులు ఇప్పటికీ ఉమ్మడి జిల్లా పరిషత్ సమావేశాలకు హాజరవుతున్నారు. మరోవైపు కొత్త జిల్లాల కోసం ప్రత్యేక జిల్లా పరిషత్‌లను ఏర్పాటు చేసి, వాటికి ప్రత్యేక కార్యాలయ భవనాలను సమకూర్చాలని ప్రస్తుత ప్రభుత్వం ఆలోచిస్తోంది. విశాఖపట్నం జిల్లా పరిషత్ మూడు జిల్లా పరిషత్‌లుగా.. విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజుగా విభజించనున్నారు. అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో కొత్త జిల్లా పరిషత్ కార్యాలయాలను ఏర్పాటు చేయనున్నారు. విశాఖపట్నం జిల్లా పరిషత్ కార్యాలయం మాత్రం ప్రస్తుతం ఉన్న భవనం నుంచే తన కార్యకలాపాలను కొనసాగిస్తుంది. విశాఖపట్నం జిల్లా పరిషత్‌కు చెందిన ఓ సీనియర్ అధికారి వెల్లడించిన వివరాల ప్రకారం.. ప్రస్తుతం ఉన్న ఉద్యోగులలో సుమారు 60 శాతం మందిని 24 మండలాలు కలిగిన అనకాపల్లి జిల్లాకు, 30 శాతం మందిని 11 మండలాలు కలిగిన అల్లూరి సీతారామరాజు జిల్లాకు కేటాయించే అవకాశాలు ఉన్నాయి. మిగిలిన 10 శాతం మందిని కేవలం నాలుగు మండలాలు మాత్రమే ఉన్న విశాఖపట్నం జిల్లాకు కేటాయించే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు అనకాపల్లి , అల్లూరి సీతారామరాజు జిల్లాల యంత్రాంగాలు ఇప్పటికే కొత్త జిల్లా పరిషత్ కార్యాలయాల కోసం తగిన భవనాలను, స్థలాలను గుర్తించాయి.

**లోకల్ బాడీ ఎన్నికల తర్వాత కేబినెట్**

మంత్రులు మౌనంగా ఉంటే సహించేది లేదని సీఎం చంద్రబాబు తేల్చి చెప్పారు. ముఖ్యంగా టీడీపీ మంత్రులకు ఆయన ఈ విషయంలో ఇప్పటికే చాలా సార్లు హెచ్చరికలు జారీ చేశారు. అయినప్పటికీ చాలా మంది మంత్రులు మౌనంగా ఉండడం.. కనీసం పన్నెత్తు విమర్శ కూడా చేయకపోవడంతో సీఎం మరోసారి వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఉదయమే టెలీ కాన్ఫరెన్సు నిర్వహించిన సీఎం చంద్రబాబు.. మంత్రులకు వారి బాధ్యతలను గుర్తు చేసినట్టు తెలిసింది. ఫైళ్ల క్లియరెన్సు, శాఖలపై పట్టు విషయంలో రెండున్నరేళ్లు అవుతున్నా.. ఇప్పటికీ ఐదుగురు టీడీపీ మంత్రులు పట్టు పెంచుకోలేక పోయారని చంద్రబాబు తేల్చి చెప్పారు. ఇక, ప్రత్యర్థులు చేస్తున్న దాడిని ఎదుర్కొనడంలో దాదాపు సగం మంది మౌనంగానే ఉంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఇంకా.. ప్రతి విషయాన్నీ తాను చెప్పాలంటే కుదరదని.. ఇక నుంచి అయినా.. మిషన్ మోడ్‌తో పనిచేయాలని సూచించారు. ప్రత్యర్థులు రెచ్చిపోతున్నా.. మంత్రులు ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. ఇక, స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మంత్రులకు బాధ్యతలు ఎక్కువగా ఉంటాయని చంద్రబాబు పేర్కొన్నారు. ఒక్క చోట కూడా.. కూటమి పార్టీలు ఓటమి చవి చూడకూడదని స్పష్టం చేశారు. ఎవరూ అలసత్వం ప్రదర్శించవద్దన్నారు. అదే సమయంలో మీడియా ముందుకు రావడం.. ప్రజలకు మంచిని వివరించడం చేయాలని చెప్పారు.

## రైతుల పంట విరామం

**ఏలూరు, ఆగస్టు 10** ఆరుగాలం శ్రమించిన పంట చేతికి అందుతుందన్న దశలో ప్రకృతి వైపరీత్యాల బారినపడి ఖరీఫ్ పంట నాశనం అవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికంతటికి మురుగు కాలువల ఆక్రమణ, విచ్చలవిడిగా ఆక్వా వ్యర్థాలు పంట కాలువల్లోనూ వదులుతుండటం కారణమని రైతులు వాపోతున్నారు. జూలై నెలాఖరు వరకు సక్రమంగా సాగునీరు అందని పరిస్థితి ఉందని చెబుతున్నారు. ఇలా అనేక కారణాలు తీవ్ర ఇబ్బందులు గురిచేస్తున్నాయని, ఈ క్రమంలోనే సాగు చేయలేమంటూ రైతులు విరమణ ప్రకటించారు అల్లవరం మండలం తాడికోన గ్రామంలో వరి రైతులు. ఊడ్చని చేలు వద్ద పంట విరామం ప్రకటిస్తున్నట్లు ఫ్లెక్సీ ఏర్పాటు చేయడంతో చర్చకు దారితీసింది. ఈ క్రమంలోనే తాడికోన గ్రామంలో ఎవ్వరు ఊడ్చేది లేదని రైతులు తేల్చి చెప్పారు. డ్రెయిన్ల ఆక్రమణపై ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన కనీసం స్పందించడం లేదని అన్నారు. దీంతో చిన్నపాటి వర్షాలకి పంట పొలాలు ముంపు గురై పంట నాశనం అవుతుందని వాపోతున్నారు. పెట్టిన పెట్టుబడులు దక్కక అప్పుల పాలవుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క విచ్చలవిడిగా ఆక్వా చెరువులు తవ్వి అక్రమ సాగు చేస్తున్న తీరుపై ఫిర్యాదులు చేస్తున్న కనీస చర్యలు తీసుకోవడం లేదంటూ రైతులు మండిపడ్డారు. ఈ పరిస్థితుల్లో పంట విరామం ప్రకటిస్తున్నట్లు తాడికోన రైతులు వెల్లడించారు. అల్లవరం మండలం బెండమూర్లంకలో చారిత్రాత్మకమైన మొదటి పంట విరామ ఉద్యమం 2011లో రైతులు ప్రకటించారు. రైతులకు గిట్టుబాటు ధర లభించకపోవడం, పెట్టుబడి వ్యయం పెరిగిపోవడం, డ్రెయినేజీ సమస్యల వల్ల బెండమూర్లంక రైతులు తొలిసారిగా ఈ వినూత్న ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. ఈ ఉద్యమ ప్రభావం అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలనమైంది. దీంతో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం మోహన్ కందా కమిటీ వేసి క్షేత్రస్థాయిలో రైతులు పడుతున్న ఇబ్బందులపై విచారణ చేపట్టించారు. ఇదే తరహాలో కాలువల ఆధునికీకరణ, ధాన్యం బకాయిల ఆలస్యంపై నిరసనగా మళ్లీ 2022 ఖరీఫ్ సీజన్‌లో బెండమూర్లంకతోపాటు అల్లవరం మండలంలోని పలు గ్రామాల్లోని రైతులు పంట విరామం ప్రకటించారు. మళ్ళీ ఇప్పుడు ఇదే మండలంలోని తాడికోన గ్రామం నుంచి పంట విరామం ఉద్యమం ప్రారంభించారు.

## 100 శాతం టెలికాం కనెక్టివిటీ

**విజయవాడ, ఆగస్టు 10,** ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా కమ్యూనికేషన్ రంగాన్ని పూర్తిస్థాయిలో బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకమైన అడుగులు వేస్తోంది. రాష్ట్రంలోని ప్రతీ మారుమూల గ్రామానికి, గిరిజన ప్రాంతాలకు సైతం నెట్‌వర్క్ సౌకర్యాన్ని చేర్చడం ద్వారా 100 శాతం టెలికాం కనెక్టివిటీని సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా టెలికాం ఆపరేటర్లను మరియు టవర్ల ఏర్పాటును ప్రోత్సహించేందుకు ఎన్నడూ లేని విధంగా భారీ రాయితీలను, సరికొత్త రాయితీ విధానాన్ని ప్రభుత్వం తెరపైకి తీసుకువచ్చింది. ఈ మెగా ప్రాజెక్టును వేగవంతం చేసేందుకు మొబైల్ టవర్ల ఏర్పాటుకు ఎలాంటి అద్దె లేకుండా ఉచితంగా ప్రభుత్వ భూములను కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనితో పాటు సదరు టెలికాం టవర్లకు అత్యంత తక్కువ ధరకే రాయితీపై విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖను ఆదేశించింది. టెలికాం ఆపరేటర్ల నుండి వచ్చే ప్రతిపాదనలను ఎప్పటికప్పుడు వేగంగా పరిశీలించి, ఎక్కడా జాప్యం లేకుండా టవర్ల ఏర్పాటుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో టవర్ల ఏర్పాటుకు అవసరమైన ప్రభుత్వ భూములను తక్షణమే గుర్తించి కేటాయించాల్సిందిగా వివిధ శాఖల ప్రభుత్వ కార్యదర్శులను ఐటీ శాఖ కోరింది. అలాగే క్షేత్రస్థాయిలో ఈ భూముల కేటాయింపు ప్రక్రియ వేగంగా పూర్తయ్యేలా ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రత్యేకంగా సహకరించాలని రాష్ట్ర ఐటీ రక్షణ శాఖ స్పష్టం చేసింది. డిజిటల్ ఆంధ్రప్రదేశ్ దిశగా ప్రభుత్వం తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయం వల్ల రాష్ట్రంలో ఇంటర్నెట్, మొబైల్ సిగ్నల్స్ లేని ప్రాంతమంటూ లేకుండా పోతుందని, దీనివల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరియు డిజిటల్ సేవలు మరింత విస్తరిస్తాయని నిపుణులు భావిస్తున్నారు.

## ఉలవపాడులో పునాస మామిడికి డిమాండ్

**ఒంగోలు, ఆగస్టు 10,** ఏపీలో ఉలవపాడు మామిడి రైతుల పంట పండింది. ఈ సీజన్‌లో దొరికే పునాస రకం మామిడితో భారీ లాభాలు అందుకుంటున్నారు. ఈసారి కేజీ కాయలు రూ.50 వరకు పలుకుతున్నాయి.. దీంతో రైతులు ఆనందంలో ఉన్నారు. ఈ నెలలో ఓనం పండగ కూడా ఉండటంతో మామిడి కాయలకు ఇంకా మంచి ధర వస్తుందని రైతులు ఆశిస్తున్నారు. ఈ ఏడాది కాస్త లాభాలు వస్తాయని చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రకాశం జిల్లా ఉలవపాడు మామిడి కాయలు బాగా ఫేమస్. బంగినపల్లి, రసాలు సహా పలు రకాల మామిడి కాయలు సీజన్‌లో దొరుకుతాయి. మార్చి నెలలో సీజన్ మొదలైతే.. జూన్ వరకు కొనసాగుతుంది. ప్రతి ఏటా సీజన్ ముగిశాక కూడా మామిడి రైతులు పునాస రకం కాయల ద్వారా ఆదాయం పొందుతున్నారు. కొన్నేళ్లుగా పునాస కాయలకు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో రైతులు ఆందోళనలో ఉన్నారు. ఈ ఏడాది మాత్రం అలా కాదు.. పునాస కాయల ధరలు దుమ్ము రేపుతున్నాయి.. భారీగా లాభాలు వచ్చే అవకాశం ఉందంటున్నారు. ప్రకాశం జిల్లా గుడ్లూరు, ఉలవపాడు మండలాలు సహా అన్ని చోట్లా కలిపి పునాస మామిడిని ఐదువేల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. ప్రధానంగా బంగినపల్లి, రసాలు, బెంగళూరు రకం కాయల సీజన్ తర్వాత.. జులై, ఆగస్టు నెలల్లో పునాస పంట చేతికి వస్తుంది. నాలుగైదు రోజులుగా ఈ పునాస రకం మామిడి కాయలకు మార్కెట్‌లో గిరాకీ పెరిగింది. కేజీ రూ.50 వరకు పలుకుతోంది.. టన్ను రూ.50వేల వరకు ఉంది. గుడ్లూరు మండలంలో ప్రతి రోజూ నాలుగు టన్నలు వరకు కాయలు చెన్నై, బెంగళూరు సహా ఇతర ప్రాంతాలకు ఎగుమతి అవుతున్నాయి. ఉలవపాడుకు ఈ కాయల్ని తీసుకొచ్చి ఇతర రాష్ట్రాలకు లారీల ద్వారా పంపిస్తున్నారు. ఈ పునాస మామిడి కాయలు కేరళంలో నిర్వహించే ఓనం పండగకు వినియోగిస్తుంటారు. అందుకే కేరళం రాష్ట్రానికి ఎగుమతులు ఎక్కువగా పునాస కాయల్ని ఎగుమతి చేస్తుంటారు. ఆగస్టు నెలాఖరులో ఈ పండగ ఉండటంతో.. కాయల ధర మరింత పెరిగే అవకాశం ఉందని, లాభాలు వస్తాయని రైతులు ఆనందంలో ఉన్నారు. ఈ ఏడాది బంగినపల్లి దిగుబడి బావుంది.. కానీ ధరలు మాత్రం లేవు. సీజన్ ముగిసే సమయంలో టన్ను రూ.60వేలు కూడా పలకలేదు. దీంతో రైతులు పెట్టుబడులు కూడా రాలేదని నిరాశ చెందారు.. ఈసారి పునాస రకం మామిడి కాయలకు మంచి ధర రావడంతో ఆ నష్టాల నుంచి కాస్త బయటపడతామని చెబుతున్నారు.

## జనసేన పవర్ ఫుల్ ప్లాన్

**విజయవాడ, ఆగస్టు 10,** జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సైలెంట్ గా తన పని తాను చేసుకుని పోతున్నారు. ఒక వైపు పార్టీ అధినేతగా జనసేనను సంస్థాగతంగా బలోపేతం చేసే కార్యక్రమాలు చేస్తున్నారు. మరో వైపు ఉప ముఖ్యమంత్రిగా తన దగ్గర ఉన్న ప్రాధాన్యత కలిగిన శాఖలను పూర్తిగా అవగాహన చేసుకుని వాటి పనితీరులో మెరుగుదల చూపిస్తున్నారు. అటవీ శాఖ ద్వారా గిరిజన ప్రాంతాలలో రోడ్లు వేయించి అడవి తల్లి బాట పేరుతో వారికి దారి చూపిస్తున్నారు. అలాగే పంచాయతీ రాజ్ శాఖ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపడుతున్నారు. పనిలో పనిగా పర్యావరణ శాఖ మీద కూడా ఆయన దృష్టి పెట్టారు. ఇటీవల అనకాపల్లి జిల్లాలో ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం అయిన పంచదార్ల వద్ద అక్రమ మైనింగ్ జరుగుతోందని తెలిసి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నో మైనింగ్ జోన్ గా ప్రకటించాలని కూడా సూచించారు. ఇక పార్టీ పరంగా చూస్తే పవన్ కళ్యాణ్ బూత్ లెవెల్ నుంచి జనసేనను పటిష్టం చేసే కార్యక్రమం ముమ్మరం చేశారు. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే వారికే పెద్ద పీట వేస్తున్నారు. అంతే కాక వారు జనసేనలో ఏళ్ళ తరబడి పనిచేసేలా ఉండడమే అర్హతగా చూసుకుంటున్నారు. రేపు జరిగే స్థానిక ఎన్నికల్లో జనసేన జెండా ఎత్తిన వారికే సీట్లు అన్న విధానం కూడా తీసుకుని రావాలని చూస్తున్నట్లుగా చెబుతున్నారు. ఈ విధంగా జనసేనను నమ్ముకుంటే తమకు న్యాయం జరిగింది అన్నది పార్టీ క్యాడర్ అంతా అనుకుని సుదీర్ఘ కాలం పాటు గట్టిగా నిలబడేలా జనసేన అధినాయకత్వం పక్కాగా ప్రణాళికలను రచిస్తోంది అని అంటున్నారు. ఇక దైనందిన విషయాల్లో ప్రత్యర్థుల మీద విమర్శలు ఉంటూ ఉంటాయి. వైసీపీ మీద ప్రతీ రోజూ విమర్శలు చేసే విధానానికి జనసేన దూరంగా ఉంటోంది. అందుకే ఆ పార్టీ తన లక్ష్యాలను ఏమిటో నిర్దేశించుకుని వాటికి అనుగుణంగా ముందుకు సాగుతోంది అని అంటున్నారు. వారిని వీరు వీరిని వారు విమర్శించుకోవడం వల్ల ఉపయోగం లేదని మీడియాలో హైప్ క్రియేట్ కావడం తప్ప గ్రౌండ్ లెవెల్ లో ఏమీ ఉండదని జనసేన భావిస్తోంది. అందుకే జనసేన ఈ తరహా విమర్శల రాజకీయానికి దూరంగా ఉంటోంది అని అంటున్నారు. ఇక జనసేన 2029 ఎన్నికల మీదనే తన చూపు నిలిపింది అని అంటున్నారు. వచ్చే ఎన్నికల్లో ఎక్కువ సీట్లు పొత్తులో భాగంగా కోరాలీ అంటే ముందు పార్టీగా బలపడాల్సిన అవసరం ఉందని జనసేన నమ్ముతోంది. పార్టీకి బూత్ లెవెల్ నుంచి క్యాడర్ అలాగే ద్వితీయ తృతీయ శ్రేణి నేతలతో పాటు నియోజకవర్గాన్ని నడిపించే బలమైన నాయకత్వం ఉంటే కచ్చితంగా ఎక్కువ సీట్లు తీసుకోవచ్చు అని భావిస్తోంది. వచ్చే ఎన్నికలు జనసేనకు ఒక విధంగా కీలకం అని అంటున్నారు. ఎక్కువ సీట్లు తీసుకుని 2024 మాదిరిగానే సెంట్ పర్సెంట్ స్ట్రైక్ రేట్ తో గెలిస్తే కచ్చితంగా ఆ తరువాత ఏర్పడే ప్రభుత్వంలో ముఖ్యమైన పాత్ర పోషించేందుకు వీలు ఉంటుందని కూడా ఆలోచిస్తోంది అని అంటున్నారు. మొత్తానికి జనసేన దీర్ఘ కాలం ఆలోచనలు చేస్తోంది. అందుకే సైలెంట్ గానే పవన్ తన పని ఏంటో చేసుకుని పోతున్నారు అని అంటున్నారు.

# మోదీ, షా ధైర్యం చేయడంలేదు

ప్రధానమంత్రి మోదీ, హోంమంత్రి అమిత్ షాలు 15 రోజులుగా పార్లమెంటుకు వచ్చే ధైర్యం చేయడంలేదని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. పార్లమెంటులో ప్రతిష్టంభనపై ఖర్గే, రాహుల్ గాంధీ దిల్లీలోని ప్రధాన కార్యాలయం ఇందిరా భవన్?లో మాట్లాడారు. దిల్లీలో విద్యార్థులపై లాఠీఛార్జ్‌పై మాట్లాడేందుకు హోంమంత్రి అమిత్ షా సిద్ధమైన వేళ కాంగ్రెస్ తరపున 3 డిమాండ్లు చేశారు. దిల్లీలో యువతపై దాడికి అమిత్ షా ఆదేశించారో లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై జరిగిన దాడికి ప్రధాని క్షమాపణ చెప్పాలని, రామమందిర అంశంపై కూడా మాట్లాడాలని ఖర్గే, రాహుల్ స్పష్టంచేశారు. ఇవే డిమాండ్లను తాము గత 15 రోజులుగా చేస్తున్నట్లు వారివురూ చెప్పారు. పార్లమెంట్‌లో సాధారణ అంశాలపై అమిత్ షా చేసే ప్రసంగం పట్ల దేశానికి ఆసక్తి లేదన్నారు.

"మొదటి షరతు జరిగిన దానికి ఎవరు బాధ్యులు, ఎవరు దోషులో స్పష్టత కావాలి. రెండోది జరిగిన దానికి ప్రధాని క్షమాపణ చెప్పాలి. మూడోది రామమందిరం దొంగతనం. ఖర్గే వివరించినట్లుగా ప్రధానికి అత్యంత సన్నిహితులు రామమందిరం నుంచి నగదును దొంగిలించారు. ప్రధానంగా ఇవే ఆ మూడు అంశాలు. ఇప్పుడు అకస్మాత్తుగా అమిత్ షా మాట్లాడతానంటే ఆయన కల్పిత మాటలపై మాకు ఆసక్తి లేదు. పిల్లలపై కాల్పులు జరపడానికి ఆయన అనుమతి ఇచ్చారా లేదా అన్నదే మాకు కావాలి. ముందుగా ఆ విషయాన్ని స్పష్టంగా చెప్పాలి. తర్వాతే చర్చ ప్రస్తావన వస్తుంది. మరో విషయం ప్రధాని, హోంమంత్రి తీరు. 15 రోజులుగా వారిద్దరికీ సభకు వచ్చే ధైర్యం లేకపోయింది.



తాము చేసిన దాన్ని ఒప్పుకునే దమ్ము వారిలో ఎవరికీ లేదు. విద్యార్థులు అర్థం చేసుకోవాల్సింది ఏమిటంటే దిల్లీలో మీకు జరిగిన దాని గురించి, క్రూరత్వం గురించి కనీసం స్పందించాల్సిన అవసరం ఉందని ఈ దేశ హోంమంత్రిగానీ, ప్రధానమంత్రిగానీ అనుకోవడం లేదు."

**మోదీ, అమిత్ షా మౌనం వహిస్తున్నారు : షా**

మరోవైపు రామ మందిర విరాళాల వివాదం, నీట్ పేపర్ లీక్‌పై నిరసన తెలిపిన విద్యార్థులపై పోలీసుల చర్యపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా మౌనం వహిస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆరోపించారు. ఈ రెండు విషయాలపై ప్రధాని మోదీ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. "విద్యార్థులపై పెల్లెట్ గన్లు, టియర్ గ్యాస్, లాఠీచార్జ్ ఎందుకు ఉపయోగించారో కేంద్ర హోం మంత్రి వచ్చి చెప్పడమే మా మొదటి డిమాండ్. ప్రధాని మోదీనే ఈ ట్రస్ట్‌ను ప్రకటించి, ఏర్పాటు చేశారు. మోదీకి నమ్మకమైన ట్రస్టీలు రామ మందిరంలో దొంగతనానికి పాల్పడ్డారు. దీనికి సంబంధించిన వివరాలను ప్రధానే స్వయంగా వెల్లడించాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. కానీ ఇప్పటివరకు ఏం జరగలేదు. దోషులకు శిక్ష పడాలని, ప్రధాని దీనిపై ప్రకటన చేయాలని మేము కోరాం. కానీ ప్రభుత్వం దీనిని పట్టించుకోలేదు. గత 15 రోజులుగా ప్రధాని, హోం మంత్రి ఈ అంశాలపై మాట్లాడలేదు. మేము ఈ అన్ని అంశాలపై పోరాడుతున్నాం. లక్షలాది మందికి రామమందిరంపై విశ్వాసం ఉన్నప్పటికీ, ఇంత పెద్ద ఘటన జరిగినప్పుడు ప్రధాని మోదీ మౌనం వహించారు. కాబట్టి ఆయన క్షమాపణ చెప్పాలి. ఈ మూడు అంశాల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు. మేము ఈ అంశాలపై పోరాడుతున్నాము. వీటిపై మేము దృఢంగా ఉన్నాం. ప్రభుత్వం దీనికి సమాధానం చెప్పాల్సిందే" అని ఖర్గే అన్నారు.

**ఝార్ఖండ్‌లో విద్యార్థులపై బలప్రయోగం తప్పు : రాహుల్**

ఇదిలా ఉండగా, ఝార్ఖండ్?లో యువత నిర్వహిస్తున్న ఆందోళనపైనా రాహుల్ గాంధీ స్పందించారు. "ఝార్ఖండ్‌లో నిరసన తెలుపుతున్న విద్యార్థులపై బలప్రయోగం తప్పు. విద్యార్థులకు శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ఉంది. చర్చలు మాత్రమే పరిష్కారాలను చూపగలవు. ఝార్ఖండ్ ప్రభుత్వం ఈ విద్యార్థుల వాదనలను విని వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలి." అని రాహుల్ ఎక్స్?లో పోస్ట్ చేశారు.

# ఝార్ఖండ్ అసెంబ్లీ ముట్టడిలో ఉద్రిక్తత

ఝార్ఖండ్‌లో నియామక పరీక్షల నిర్వహణలో భారీగా అవకతవకలు జరిగాయని రాంచీలో విద్యార్థులు చేపట్టిన ఆందోళన ఉద్రిక్తంగా మారింది. అసెంబ్లీ వైపు భారీ సంఖ్యలో విద్యార్థులు ర్యాలీగా కదిలారు. అసెంబ్లీ ముట్టడిలో భాగంగా ఆందోళనకారులు భద్రతా బలగాలు ఏర్పాటు చేసిన బారికేడ్లను దాటేందుకు ప్రయత్నించారు. దీంతో పోలీసులు వాటర్ కేనాన్లను ప్రయోగించి వారిని వెనక్కి పంపే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ముందుకు దూసుకెళ్తున్న భారీ జనసమూహాన్ని అడ్డుకుని, పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు ఆందోళనకారులపై లాఠీఛార్జ్ చేశారు.

జాతీయ జెండాలు చేతపట్టిన విద్యార్థులు బారికేడ్లను తోసుకుని అసెంబ్లీ వైపు ముందుకు వెళ్లేందుకు నిరసనకారులు తీవ్రంగా యత్నించారు. ఈ క్రమంలో పోలీసులకు, విద్యార్థులకు మధ్య తోపులాట జరిగి పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. బారికేడ్లను ఛేదించుకుని వస్తున్న ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు వారిపై జల ఫిరంగులు ప్రయోగించారు. అయితే, ఈ ఉద్రిక్తతల మధ్య పలువురు విద్యార్థులు బారికేడ్ల పైకి ఎక్కి నిలబడ్డారు. పోలీసులు తమపైకి వాటర్ క్యానన్లతో నీటిని కొడుతున్నప్పటికీ ఏమాత్రం వెనక్కి తగ్గకుండా, ఆ నీటి ధారల మధ్యే బారికేడ్ల పైనే డ్యాన్స్ చేస్తూ తమ నిరసనను వినూత్నంగా వ్యక్తపరిచారు. అయితే ఈ నిరసనల్లో స్పైడర మ్యాన్ ముసుగు ధరించి ఓ వ్యక్తి పాల్గొన్నారు. ప్రభుత్వం తమ మాటలను ఏ మాత్రం పట్టించుకోవడం లేదనే ఝార్ఖండ్?కు వచ్చినట్లు తెలిపాడు. అసలు ప్రభుత్వం మాట వినడానికి ఏదైనా చేయడానికి కూడా ఇష్టపడటం లేదని చెప్పాడు.



**ఆందోళనలో దేవేంద్రనాథ్ మహతో**

ఝార్ఖండ్ లోక్‌తాంత్రిక్ క్రాంతికారి మోర్చా (జేఎన్?కేఎం) నేత దేవేంద్రనాథ్ మహతో కూడా నిరసనలో పాల్గొన్నారు. మాజీ ముఖ్యమంత్రి శిబు సోరెన్ చిత్రపటాన్ని చేతబూని ఆయన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి చేరుకున్నారు. గత తొమ్మిది రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న మహతో అంబులెన్స్‌లో ఆందోళన ప్రాంతానికి వచ్చినట్లు తెలిపారు. నిరాహార దీక్షలో ఉన్నా, ముళ్ల కంచెలు మమ్మల్ని ఆపలేవని అన్నారు. ప్రభుత్వం విద్యార్థుల డిమాండ్లను వినాల్సిందేని అన్నారు. తనను హీరోగా చూడొద్దని, తాను సాధారణ వ్యక్తినేనని పేర్కొన్నారు. విద్యార్థులు మూడు అంచెల బారికేడ్లను దాటారని చెబుతూ, ప్రభుత్వం వారి డిమాండ్లపై ఎందుకు సానుకూలంగా స్పందించడం లేదని ప్రశ్నించారు.

**'రక్తపాతం జరగకూడదు'**

ఆందోళనకారులపై పోలీసు చర్యలు తీసుకోవద్దని ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను దేవేంద్రనాథ్ కోరారు. నిరసన సమయంలో ఎవరూ గాయపడకుండా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అరెస్టు చేయడం చట్టపరమైన ప్రక్రియేనని, అయితే ఎలాంటి రక్తపాతం చోటుచేసుకోకూడదని అన్నారు. ప్రభుత్వం విద్యార్థుల డిమాండ్లను అంగీకరించకపోతే ప్రజాస్వామ్యాన్ని అణచివేసిన ప్రభుత్వంగా గుర్తుండిపోతుందని వ్యాఖ్యానించారు. తన నిరాహార దీక్షను కొనసాగిస్తానని స్పష్టం చేశారు.

ఆందోళనకారులతో ప్రభుత్వం పలు దఫాలుగా చర్చలు జరిపినప్పటికీ, ప్రతిష్టంభనను తొలగించడంలో విఫలమైంది. చివరి విడత చర్చల అనంతరం, నిరసనకారుల డిమాండ్లలో 98 శాతాన్ని అంగీకరించామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే, రద్దు చేయాలని కోరిన 13 పరీక్షల్లో కేవలం మూడింటిని మాత్రమే రద్దు చేసేందుకు ప్రభుత్వం అంగీకరించిందని నిరసనకారులు తెలిపారు. ఈ మొత్తం వ్యవహారంపై సీబీఐ విచారణ జరిపించాలన్న తమ డిమాండ్ నెరవేరే వరకు వెనక్కి తగ్గేది లేదు అని స్పష్టం చేశారు. జేఎస్?ఎస్?సీ- సీజీఎల్ పరీక్షను రద్దు చేయాలని కూడా కోరుతున్నారు. ఇదే సమయంలో జేపీఎస్?సీ నిర్వహించిన పరీక్షల్లో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోమవారం కీలక చర్య చేపట్టింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ నమోదు చేసింది. విద్యార్థుల ప్రధాన డిమాండ్లలో ఒకటైన అక్రమాలపై దర్యాప్తు అంశం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.

# రామమందిర పూజారులకు కొత్త డ్రెస్ కోడ్

అయోధ్య రామమందిర పూజారుల వస్త్రధారణలో మార్పులు చేశారు. ఇకపై రామమందిర గర్భగుడిలోకి ప్రవేశించే సమయంలో పూజారులు రామానందాచార్య సంప్రదాయం ప్రకారం కుట్టని పసుపు రంగు వస్త్రాలను ధరించనున్నారు. ముఖ్యంగా సిల్క్‌తో తయారైన కుట్టని ఉత్తరీయాన్ని ధరించాలని నిర్ణయించారు. చలికాలంలో కూడా ఇదే తరహా కుట్టని ఉన్ని వస్త్రాలను ఉపయోగించనున్నారు. రామమందిరంలో ప్రాణ ప్రతిష్ఠ అనంతరం పూజారులు చౌబందీ (కుర్తా) ధరించే విధానం అమల్లో ఉంది. తాజాగా పూజా వ్యవస్థను రామానందాచార్య సంప్రదాయం, ప్రాచీన వైష్ణవ ఆచారాలకు అనుగుణంగా రూపొందించేందుకు నిబంధనల్లో మార్పులు చేస్తున్నారు. ఆలయంలో పూజా కార్యక్రమాలకు శాశ్వతమైన, క్రమబద్ధమైన విధానాన్ని తీసుకురావడమే లక్ష్యంగా ఆ నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.

**పూజారులకు ప్రత్యేక నియమావళి**

సోమవారం జరిగిన శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు మతపరమైన కమిటీ సమావేశంలో పూజారులకు సంబంధించిన పలు అంశాలపై చర్చ జరిగింది. పూజారుల నియామకం, వారి ఆచరణ, రోజువారీ విధులు, పూజా విధానం, భగవంతుడి అలంకరణ, నైవేద్యం, హారతి, ఇతర ధార్మిక కార్యక్రమాల నిర్వహణపై ప్రత్యేక నియమావళిని రూపొందిస్తున్నారు. ఇప్పటివరకు అమల్లో ఉన్న విధానాలను సమీక్షించి ఆలయ సంప్రదాయాలకు అనుగుణంగా వాటిని మరింత స్పష్టంగా రూపొందించనున్నారు. ఇందుకోసం నియమావళి ముసాయిదాపై కమిటీ సభ్యులు చర్చించారు. త్వరలోనే ఆ నిబంధనలను ఖరారు చేసి రామమందిరంలోని నిత్యపూజా కార్యక్రమాల్లో అమలు చేయనున్నట్లు తెలుస్తోంది. పూజారుల వస్త్రధారణపై కమిటీ సభ్యుడు రాజ్?కుమార్ దాస్ కీలక వివరాలు వెల్లడించారు. పూజారులంతా సిల్క్‌తో తయారైన కుట్టని ఉత్తరీయాన్ని ధరించనున్నట్లు తెలిపారు. శీతాకాలంలో కూడా అదే విధానాన్ని అనుసరిస్తూ కుట్టని ఉన్ని వస్త్రాలను ధరిస్తారని చెప్పారు.

**ఆలయ నిర్వహణపై చర్చ**

అదే సమయంలో రామమందిర నిర్వహణకు సంబంధించి కూడా మతపరమైన కమిటీ సభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఆలయ నిర్వహణకు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో)ను నియమించాల్సిన అవసరం లేదని మతపరమైన కమిటీ సభ్యుడు మహంత్ మిథిలేశ్ నందినీ శరణ్ అభిప్రాయపడ్డారు. అయితే ప్రభుత్వం లేదా ట్రస్ట్? అటువంటి నియామకం చేస్తే తాను వ్యతిరేకించబోనని స్పష్టం చేశారు. ఆలయాల నిర్వహణలో ఆధ్యాత్మిక సంప్రదాయాలకు ప్రాధాన్యం ఉండాలని ఆయన అన్నారు. ఆలయాలు, మఠాలు, ఆశ్రమాల సంప్రదాయాలతో అనుబంధం ఉన్నవారికి నిర్వహణలో ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పరిపాలనా సామర్థ్యం ఉన్న వ్యక్తి ఆలయాన్ని నిర్వహించగలిగినా ఆయన దృష్టి పూర్తిగా పరిపాలనా వ్యవస్థపైనే ఉండే అవకాశం ఉందని వ్యాఖ్యానించారు. దేశంలోని పలు ప్రముఖ ఆలయాల నిర్వహణ సీఈవోల ఆధ్వర్యంలో కొనసాగుతున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. అయితే రామమందిరం వంటి పవిత్ర క్షేత్రాల్లో ఆధ్యాత్మిక సంప్రదాయాలు, పూజా విధానాలకు తగిన ప్రాధాన్యం ఉండాలని స్పష్టం చేశారు. ఇక అయోధ్య రామమందిరంలో ఆగస్టు 15 నుంచి 12 రోజుల పాటు ఝూలనోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆ ఉత్సవానికి సంబంధించిన ఏర్పాట్లపై శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు నూతనంగా ఏర్పాటు చేసిన మతపరమైన కమిటీ సభ్యులు ఇప్పటికే తొలి సమావేశంలో చర్చించారు. ఉత్సవం తొలి రోజు ఉత్తర ద్వారం నుంచి రామ్?లల్లా ఉత్సవ విగ్రహంతో పల్లకి యాత్ర నిర్వహించనున్నారు. ఆలయ ప్రధాన ద్వారం ముందు నుంచి ఆ యాత్ర కొనసాగి ప్రాకార ప్రాంతం, ఆలయ పరిసరాల మీదుగా కుబేర్ టీలా వరకు చేరుకోనుంది. అక్కడ సుమారు రెండు గంటల పాటు ప్రత్యేక ధార్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. కార్యక్రమాలు పూర్తైన తర్వాత ఉత్సవ విగ్రహాన్ని తిరిగి గర్భగుడికి తీసుకురానున్నారు. అనంతరం రామ్?లల్లాను బంగారు అలంకరణతో కూడిన వెండి ఉయ్యాలలో ఆశీనులను చేయనున్నారు. ఝూలనోత్సవం తొలి రోజు రామ్?లల్లా ప్రాచీన కుబేర్ టీలా వద్ద ఝూలాలో ఆశీనులై భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఉదయం శృంగార హారతి అనంతరం స్వామివారిని ఝూలాలో ఉంచనున్నారు. మధ్యాహ్నం భోగ సమర్పణ సమయంలో కొద్దిసేపు తెరను మూసివేస్తారు. అనంతరం భక్తులకు మళ్లీ ఝూలాలో స్వామి వారి దర్శ కల్పించనున్నారు.

## తెలుగు అమ్మాయిలతో స్కెచ్..

ఢిల్లీ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న మూడు మోసపూరిత కాల్ సెంటర్లపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్‌బీ) అధికారులు సోమవారం దాడులు నిర్వహించారు. బజాజ్ ఫైనాన్స్ పేరుతో రుణాలు ఇస్తామని నమ్మించి మోసాలకు పాల్పడుతున్న ఈ ముఠాకు సంబంధించి 22 మందిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో 21 మంది తెలుగు యువతులు, ఒక బ్యాంకు ఖాతాదారుడు ఉన్నారు. గత 18 నెలలుగా ఈ ముఠా చురుకుగా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. బజాజ్ ఫైనాన్స్ ప్రతినిధులుగా ఫోన్లు చేసి, ఆకర్షణీయమైన రుణాలను ఆమోదించినట్లు నమ్మించేవారు. ఆ తర్వాత ప్రాసెసింగ్ ఫీజులు, వెరిఫికేషన్ చార్జీలు, డాక్యుమెంటేషన్, ఇన్సూరెన్స్ వంటి పేర్లతో బాధితుల నుంచి డబ్బులు వసూలు చేసేవారు. ఈ మోసాలకు పాల్పడేందుకు నిర్వాహకులు ప్రత్యేకంగా తెలుగు మాట్లాడే యువతులనే నియమించుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. తెలంగాణలోని జగిత్యాల జిల్లా కోరుట్ల, హైదరాబాద్‌లోని సైదాబాద్, బోరబండ, మహబూబ్‌నగర్ ప్రాంతాల నుంచి యువతులను టెలీకాలర్లుగా రిక్రూట్ చేసుకున్నారు. లలిత్ సింగ్, కుల్దీప్ సింగ్, అనిల్ అనే ముగ్గురు వ్యక్తులు ఢిల్లీలోని శివ మార్కెట్ కేంద్రంగా ఈ కాల్ సెంటర్లను నడిపిస్తున్నారని, ప్రస్తుతం వారు పరారీలో ఉన్నారని అధికారులు తెలిపారు. ఈ ముఠాకు సంబంధించి తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 22 సైబర్ క్రైమ్ కేసులు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఆపరేషన్ సందర్భంగా 23 మొబైల్ ఫోన్లు, రెండు బ్యాంకు పాస్‌బుక్‌లను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన యువతుల వయసు 20 నుంచి 42 ఏళ్ల మధ్య ఉంది. పరారీలో ఉన్న ప్రధాన సూత్రధారుల కోసం గాలింపు ముమ్మరం చేశామని, మనీ ట్రయల్‌పై దృష్టి సారించి మోసం పూర్తి స్థాయిని అంచనా వేస్తున్నామని పోలీసులు తెలిపారు.జ

## గందరగోళం సృష్టించడమే ఆయన లక్ష్యం

లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి జేపీ నడ్డా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. గత 15 రోజులుగా పార్లమెంటుకు ఉద్దేశపూర్వకంగా అంతరాయం కలిగిస్తూ, దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. రాహుల్? గాంధీ డిమాండ్‌ను అంగీకరించి, నీట్ పేపర్ లీక్ అంశంపై పార్లమెంటులో చర్చించడానికి ప్రభుత్వం ఒప్పుకుందని, కానీ ఆయన పదేపదే మాట మారుస్తూనే ఉన్నారని ఎద్దేవా చేశారు. "రాహుల్ గాంధీ పార్లమెంటులో, జాతీయ చర్చలోనూ రోజూ తన వాదనలను మారుస్తూనే ఉన్నారు. చర్చలు జరపడం కాదు, గందరగోళం సృష్టించడమే ఆయన లక్ష్యం. పార్లమెంటు సమావేశాలు ప్రారంభంలో ఆయన నీట్?పై చర్చ జరపాలని డిమాండ్ చేశారు. మేము దానికి అంగీకరించినప్పుడు ఆయన ఆ విషయాన్ని రామ మందిర్ ట్రస్ట్ వైపు మళ్లించారు. ఆ తర్వాత, జంతర్ మంతర్ వద్ద జరిగిన ఘటనపై హోం మంత్రి ఒక ప్రకటన చేయాలని పట్టుబట్టారు. ముఖ్యంగా, సభ సజావుగా పనిచేయకుండా అడ్డుకోవడమే ఆయన ఉద్దేశం. సభ పనిచేయడం ఆయనకు ఇష్టం లేదు. అందుకే గత 15 రోజులుగా సభా కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తూనే, ఒకవైపు జంతర్ మంతర్ విషయంపై చర్చ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. అంతకుముందు మీరు ూ×= అంశంపై చర్చను కోరారు. దానిపై సమగ్రమైన చర్చ కూడా జరిగింది. కానీ మేము సమాధానం ఇచ్చే సమయానికి మీరు సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. ధరల పెరుగుదలపై చర్చను కోరారు. మేము దానిపై చర్చను చేపట్టాము. ప్రభుత్వం సమాధానం ఇస్తున్నప్పుడు, సభలో కూర్చుని వినే ధైర్యం కూడా కాంగ్రెస్ పార్టీకి లేకుండా పోయింది. ఇదే వారి చరిత్ర, ఇదే వారి రికార్డు. అందుకే, వారు చర్చ కోరిన ఏ రాజకీయ అంశంపై అయినా సరే చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నాం. రాహుల్ గాంధీని మరోసారి సభకు రావాలని సవాలు చేస్తున్నాను. మేము చర్చకు సిద్ధంగా ఉన్నాం. మీకు తగిన సమాధానం లభిస్తుంది. అలాగే, తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయవద్దని నేను స్పష్టం చేయాలనుకుంటున్నాను. జంతర్ మంతర్ వద్ద ఎలాంటి కాల్పులు జరగలేదు. అలాగే అక్కడ కాల్పులు జరపాలని ఎటువంటి ఆదేశాలు కూడా ఇవ్వలేదు." "ఝార్ఖండ్‌లో విద్యార్థుల గొంతుకలు వారికి వినిపించడం లేదా నా సమాచారం ప్రకారం, అక్కడ ముళ్ల కంచెలను వారి సూచన మేరకే ఏర్పాటు చేశారు. ఎందుకంటే అక్కడ ప్రభుత్వాన్ని నడుపుతున్న పార్టీ వారి ఇండీ కూటమిలో అంతర్భాగమే కదా. అక్కడ విద్యార్థుల ఆవేదన వారికి వినిపించడం లేదా? రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న ద్వంద్వ ప్రమాణాలు, దేశ భవిష్యత్తు లేదా దేశ పురోగతి పట్ల వారికి ఎలాంటి నిజమైన శ్రద్ధ లేదని స్పష్టం చేస్తున్నాయి. వారి చర్యలు ఎప్పుడూ అరాచకాన్ని సృష్టించడం, ప్రతికూల రాజకీయాలు చేయడం, బాధ్యతారహితమైన ప్రతిపక్ష పాత్ర పోషించడం వరకే పరిమితమయ్యాయి. నేను దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాను." అని కేంద్ర మంత్రి జేపీ నడ్డా అన్నారు.

**రాహుల్ గాంధీ పారిపోవద్దని నేను కోరుతున్నాను : రిజిజు**

పార్లమెంటులో నెలకొన్న ప్రతిష్టంభన వేళ విద్యార్థుల నిరసనలపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సోమవారం మరోసారి స్పష్టం చేశారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇచ్చే సమాధానాన్ని వినే ధైర్యం కాంగ్రెస్‌కు ఉందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎంపీ, లోక్?సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విలేకరుల సమావేశంపై స్పందిస్తూ రిజిజు ఈమేరకు వ్యాఖ్యానించారు. "నీట్ విషయంలో విద్యార్థుల నిరసనలపై చర్చించడానికి ప్రభుత్వం పూర్తిగా సిద్ధంగా ఉందని నేను ఇప్పటికే స్పష్టంగా చెప్పాను. పార్లమెంటులో పూర్తి స్థాయి సమాధానం ఇవ్వడానికి హోం మంత్రి అమిత్ షా సంసిద్ధంగా ఉన్నారు. పార్లమెంట్?లో చర్చ, హోం మంత్రి సమాధానం కోసం రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తున్నారు. మేము దానికి సిద్ధంగా ఉన్నాం. చర్చ నుంచి ఎవరు పారిపోతారో ఇప్పుడు చూద్దాం. విద్యార్థుల నిరసనలపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అమిత్ షా గారి సమాధానాన్ని వినే ధైర్యం కాంగ్రెస్‌కు ఉందా లేక వారు పారిపోతారా అనేది ఇప్పుడు తేలుతుంది" "మీరు (రాహుల్ గాంధీ) ఆరోపణలు చేసి పారిపోతారు. ప్రజాస్వామ్యంలో ఇది సరైన పద్ధతి కాదు. మీరు దీన్ని ఎదుర్కోవాలి. కాంగ్రెస్ కోరుకున్నంత సేపు చర్చించడానికి, సమాధానం ఇవ్వడానికి హోం మంత్రి సిద్ధంగా ఉన్నారు. రాహుల్ గాంధీ పారిపోవద్దని నేను కోరుతున్నాను. సాకులు చెప్పాల్సిన అవసరం లేదు. ప్రధాన మంత్రి నుంచి సమాధానం కోరడం లేదా క్షమాపణ చెప్పాలని పట్టుబట్టడం కేవలం నాటకం. మేము లోక్‌సభలో సూటిగా చర్చ జరగాలని కోరుకుంటున్నాం. రాహుల్ గాంధీ దీని నుంచి పారిపోలేరు. చర్చను డిమాండ్ చేసి పారిపోవడం పిరికివాడి లక్షణం. స్పీకర్ ఎప్పుడు సమయం కేటాయిస్తే అప్పుడు అది మంగళ, బుధవారం చర్చకు మేము సిద్ధంగా ఉన్నాం. కాంగ్రెస్ పార్టీ పారిపోకూడదు." అని కిరణ్ రిజిజు అన్నారు.

## 6 వేల కిలోమీటర్లు ప్రయాణించి చైనాను తాకిన ప్రచండ టైఫూన్ 'డాల్ఫిన్'...

ఈ ఏడాది చైనాను తాకిన అత్యంత శక్తివంతమైన టైఫూన్ 'డాల్ఫిన్' తూర్పు తీర ప్రాంతంలో ప్రళయం సృష్టిస్తోంది. ఆదివారం సాయంత్రం తీరం దాటిన ఈ టైఫూన్ కారణంగా భారీ వర్షాలు, వరదలు సంభవిస్తున్నాయి. ముందుజాగ్రత్త చర్యగా అధికారులు 10 లక్షల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. టైఫూన్ ప్రభావంతో రవాణా, పర్యాటక రంగాలు పూర్తిగా స్తంభించిపోయాయి. ఆదివారం సాయంత్రం 5:30 గంటల ప్రాంతంలో జెజియాంగ్ ప్రావిన్స్‌లోని యుహువాన్ నగరం సమీపంలో డాల్ఫిన్ టైఫూన్ తీరాన్ని తాకింది. ఆ సమయంలో గంటకు 151 కిలోమీటర్ల వేగంతో ప్రచండ గాలులు వీచాయి. గంట వ్యవధిలోనే సమీపంలోని వెన్‌జౌ నగరం వద్ద రెండోసారి తీరం దాటింది. దీంతో అధికారులు దేశంలోనే అత్యున్నత స్థాయి 'రెడ్ అలర్ట్' జారీ చేశారు. టైఫూన్ తీరం దాటినప్పటికీ, దాని ప్రభావం కొనసాగుతోందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. అధికారులు చేపట్టిన సహాయక చర్యలు మునుపెన్నడూ లేనంత భారీ స్థాయిలో ఉన్నాయి. ఒక్క వెన్‌జౌ నగరంలోనే 9 లక్షల మందిని, తైజౌలో 3.90 లక్షల మందిని, ఫుజియాన్ ప్రావిన్స్‌లో 1.67 లక్షల మందిని, షాంఘైలో 2.15 లక్షల మందికి పైగా ప్రజలను లోతట్టు ప్రాంతాల నుంచి ఖాళీ చేయించారు. ఒక్క వెన్‌జౌ నగరంలోనే 1,500 అత్యవసర పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. టైఫూన్ కారణంగా రవాణా వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తమైంది. ఒక్క షాంఘైలోనే సుమారు 1,500 విమాన సర్వీసులు రద్దయ్యాయి. హ్యాంగ్‌జౌ విమానాశ్రయంలోనూ వందలాది విమానాలు నిలిచిపోయాయి. జెజియాంగ్ ప్రావిన్స్‌లో 686 రోడ్డు మార్గాలు, 658 రైలు సర్వీసులను నిలిపివేశారు. పోర్టులు, ఫెర్రీ సేవలు కూడా మూతపడ్డాయి. షాంఘైలోని ప్రఖ్యాత లెగోలాండ్ రిసార్ట్‌ను తాత్కాలికంగా మూసివేశారు. అలాగే, 234 ప్రధాన పర్యాటక కేంద్రాలను మూసివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.

## సంపాదకీయం

# మారుతున్న ఇసుక తిన్నెలు


ఆగస్టు 7న మక్కాలో పాకిస్తాన్, సౌదీ అరేబియా, తుర్కియే సంతకం చేసిన సంయుక్త రక్షణ ఒప్పందం, పశ్చిమాసియా భద్రతా వ్యవస్థలో చోటుచేసుకుంటున్న మార్పులను ప్రతిబింబిస్తోంది. తమలో ఏ ఒక్క దేశంపై సాయుధ దాడి జరిగినా దాన్ని అందరిపైనా జరిగిన దాడిగానే పరిగణిస్తామని మూడు దేశాలు ప్రతిజ్ఞ చేశాయి. సౌదీ యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్, తుర్కియే అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్దోగన్, పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ -ముగ్గురు నేతలూ, తమతమ విదేశాంగ, రక్షణ మంత్రులతో కలిసి ఒప్పందంపై సంతకం చేశారు. ఇది శక్తివంతమైన కూటమే -పాకిస్తాన్ అణ్వాయుధ సంపన్న దేశం. ప్రపంచంలోనే అతిపెద్ద ముడిచమురు ఎగుమతిదారుల్లో ఒకటైన సౌదీ అరేబియాకు భారీ ఆర్థిక వనరులున్నాయి. తుర్కియేకు అధునాతన డ్రోన్ ఉత్పత్తి సామర్థ్యంతో సహా విస్తరిస్తున్న సైనిక పారిశ్రామిక వ్యవస్థ ఉంది. ఇరాన్‌పై యుద్ధం కొనసాగుతున్న తరుణంలో, ఇజ్రాయెల్ ప్రాంతంలో నిరంతర బాంబింగ్ ప్రచారాలు సాగిస్తున్న సమయంలోనే ఈ ఒప్పందం ప్రకటించడం యాదృచ్ఛికం కాదు. పశ్చిమాసియాలో అమెరికా వ్యూహాత్మక ఉనికి తగ్గుతుందన్న అంచనాల నేపథ్యంలో, ప్రాంతీయ శక్తులు సంప్రదాయ అమెరికా భద్రతా గొడుగుకు అతీతంగా కొత్త భాగస్వామ్యాల కోసం అన్వేషణ ప్రారంభించాయి. 2025 సెప్టెంబర్‌లో, ఇజ్రాయెల్ ఖతార్‌పై బాంబు దాడి చేసిన కొద్ది వారాలకే, పాకిస్తాన్, సౌదీ అరేబియా రియాద్‌లోని అల్-యమామా ప్యాలెస్‌లో ద్వైపాక్షిక వ్యూహాత్మక పరస్పర రక్షణ ఒప్పందాన్ని (ఎస్ఎండీఏ) ప్రకటించాయి. ఇరాన్‌పై యుద్ధం, పర్షియన్ గల్ఫ్ అంతటా అమెరికా స్థావరాలపై టెహ్రాన్ ప్రతీకార దాడులు, పొరుగు ప్రాంతాల్లో ఇజ్రాయెల్ యుద్ధాలు సౌదీ అరేబియా, తుర్కియేల భద్రతా ఆందోళనలను మరింత తీవ్రతరం చేశాయి. దీంతో ఇప్పుడు వారు తరచూ ఉద్రిక్తతలతో కూడిన తమ సంబంధాలకు కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తూ, 2025 మేలో భారత్‌తో స్వల్పకాలిక వైమానిక యుద్ధం చేసిన పాకిస్తాన్‌తో కలిసి త్రైపాక్షిక వ్యవస్థను నిర్మించాలని నిర్ణయించుకున్నాయి.

పశ్చిమాసియాలో పెద్ద పాత్ర కోసం చాలాకాలంగా ప్రయత్నిస్తున్న తుర్కియేకు ఈ ఒప్పందం మరింత వ్యూహాత్మక చోటు కల్పిస్తుంది. ఇప్పటికే ఖతార్, సిరియా, లిబియాలో మిత్రపక్షాలకు విస్తరించిన తన భద్రతా గొడుగుకు, ఇది భారీ కొత్త వనరులు, సాంద్రతను జోడిస్తుంది. సాంప్రదాయకంగా భారత్ నీడలో దక్షిణాసియా ప్రాంతీయ శక్తిగా ఉన్న పాకిస్తాన్ కూడా, పశ్చిమాసియాలో భద్రతా ప్రదాత, మధ్యవర్తిగా తన పాత్రను విస్తరించుకోవాలని కోరుకుంటోంది. అయితే, ఈ మూడు దేశాల భద్రతా సవాళ్లను పరిష్కరించడంలో ఒప్పందం ఎంతమేరకు తోడ్పడుతుందో ఇప్పుడే చెప్పడం తొందరపాటే. నాటో, సీఎస్టీవో వంటి సామూహిక భద్రతా కూటములు సాధారణంగా సంఘర్షణలకు వ్యతిరేకంగా నిరోధక శక్తిని నిర్మించేందుకు, శాంతికాలంలో ఏర్పడతాయి. అయితే, మక్కా ఒప్పందానికి అతిపెద్ద బలహీనత -యుద్ధాల సమయంలోనే సంతకం చేయడం. గత ఐదు నెలల్లో, సౌదీ అరేబియా ఇరాన్ క్షిపణి, డ్రోన్ దాడులను పలుమార్లు ఎదుర్కొంది, టెహ్రాన్‌కు మిత్రపక్షాలైన యెమెన్ హౌతీలు కూడా సౌదీపై దాడులు కొనసాగించారు. ప్రస్తుతం విరామంలో ఉన్న యుద్ధం మరింత తీవ్రమైతే, సౌదీ అరేబియాలోని అమెరికా స్థావరాలను లక్ష్యంగా చేసుకోవడం నుంచి ఇరాన్‌ను ఈ సామూహిక భద్రతా ప్రతిజ్ఞ నిరోధించే అవకాశం తక్కువే. అంటే, కొనసాగుతున్న సంఘర్షణలే, సామూహిక రక్షణ వాగ్దానాన్ని ప్రారంభంనుంచే ఎక్కువగా ప్రతీకాత్మకం చేసేస్తున్నాయి.

మక్కా ఒప్పందానికి సంబంధించిన మరో కీలక అంశం -దీని వెనుక దాదాపు ఏడాది కాలంగా సాగిన చర్చలు. 2023 అక్టోబర్ 7న హమాస్ ఇజ్రాయెల్‌పై దాడి చేసి, గాజాలో ఇజ్రాయెల్ మారణహోమం ప్రారంభమైన తర్వాతే ఈ చర్చలు మొదలయ్యాయి. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం కొనసాగుతున్న తరుణంలో అవి వేగం పుంజుకున్నాయి. ఇస్లాం పవిత్ర స్థలాలకు నిలయమైన మక్కాలో, అల్-సఫా ప్యాలెస్‌లో ఒప్పందాన్ని కుదుర్చుకోవడం, కూటమి రాజకీయాలకు ఇస్లామిక్ సంఘీభావ ప్రతీకాత్మకతను జోడించిందని పరిశీలకుల అభిప్రాయం. ఇస్లామిక్ క్యాలెండర్‌లో శుక్రవారం సామూహిక ప్రార్థనల రోజునే ఈ ఒప్పందం ప్రకటించడం కూడా ఉద్దేశపూర్వకమేనన్నది విశ్లేషకుల మాట. అయితే, ఇరాన్ శాసనసభ్యుడు ఒకరు, ఈ ఒప్పందం మాత్రమే ప్రాంతీయ భద్రతను సాధించడానికి సరిపోదని రియాద్‌ను హెచ్చరించడం గమనార్హం. టర్కీ, పాకిస్తాన్‌లు ప్రాంతంలో ప్రత్యక్ష దాడులను గణనీయంగా ఎదుర్కోకపోయినా, తమ భద్రత, ఆర్థిక వ్యవస్థలను ప్రమాదంలో పడేసే ప్రాంతీయ సంఘర్షణలను చల్లార్చాలని రెండు దేశాలూ ఆసక్తిగా ఉన్నాయి. అట్లాంటిక్ కౌన్సిల్ వంటి అంతర్జాతీయ థింక్ ట్యాంకుల విశ్లేషకులు, ఈ ఒప్పందం మధ్యప్రాచ్యం, దక్షిణాసియాల్లో ఆవిర్భవిస్తున్న బహుళ ధ్రువ వ్యవస్థలో ఒక కీలక మలుపుగా అభివర్ణించారు. దీర్ఘకాలంగా అమెరికా భద్రతా ఛత్రంకిందవున్న సౌదీ వంటి దేశం, ఇప్పుడు ప్రత్యామ్నాయ భద్రతవైపు మళ్లడం, పశ్చిమాసియాలో అమెరికా ప్రభావం క్రమంగా క్షీణిస్తున్నదనడానికి సంకేతం అంటున్నారు.

భారత్ దృష్టికోణం నుంచి చూస్తే, ఈ ఒప్పందం ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుంది. ఎందుకంటే, 2025 మేలో భారత్‌తో వైమానిక ఘర్షణ జరిపిన పాకిస్తాన్, ఇప్పుడు అణ్వస్త్ర సామర్థ్యంలేని సౌదీ, తుర్కియేలతో తనకంటూ సామూహిక భద్రతా కవచాన్ని నిర్మించుకుంది. అణ్వాయుధ సంపన్న దేశంగా పాకిస్తాన్ ఈ కూటమిలో ప్రత్యేక స్థానంలో ఉండటం, భవిష్యత్తులో దక్షిణాసియా భద్రతా సమీకరణాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందోనన్నది భారత విధాన నిర్ణేతలు నిశితంగా పరిశీలించాల్సిన అంశం. చివరిగా, మక్కా ఒప్పందం విశ్వసనీయత అంతిమంగా, ఈ మూడు భాగస్వాములు తమ రాజకీయ నిబద్ధతను ఒక విశ్వసనీయమైన నిరోధక శక్తిగా మార్చగలరా? అనే దానిపైనే ఆధారపడి ఉంటుంది. యుద్ధం మధ్యలో పుట్టిన ఈ కూటమి, తన తొలి పరీక్షను ఎదుర్కొనేలోపే తన అసలైన బలాన్ని నిరూపించుకోవాల్సి ఉంటుంది. మాటల్లో సామూహిక రక్షణ వాగ్దానం ఇవ్వడం సులభమే అయినా, క్షేత్రస్థాయిలో అది వాస్తవ నిరోధక శక్తిగా మారేందుకు మూడు దేశాల మధ్య సైనిక సమన్వయం, వనరుల భాగస్వామ్యం, రాజకీయ ఏకాభిప్రాయం అవసరం. ఇవన్నీ ఇప్పటికీ పరీక్షకు నోచుకోలేదు. ఇసుక తిన్నెలు నిరంతరం మారుతున్న ఈ ప్రాంతంలో, నిజమైన భద్రత సాధించాలంటే, ప్రకటనలకు మించిన ఆచరణాత్మక సన్నద్ధత అవసరమని రాబోయే రోజుల్లో ఈ కూటమి నిరూపించుకోవాల్సి ఉంటుంది!!

## పనికొచ్చే పలుకు



# పక్కదార్లు పట్టొద్దు.. నీ దారి నీదే..!

జీవితం మనల్ని ఎన్నో ఊహించని దారుల్లోకి తీసుకెళ్తుంది, కానీ ఆ దారుల్లో ఏది ఎంచుకోవాలో నిర్ణయించే హక్కు మాత్రం మనదే. అమెరికన్ రచయిత్రి గేల్ ఫోర్మన్ చెప్పిన ఈ సూక్తి, పరిస్థితులు ఎంత ప్రతికూలంగా ఉన్నా వ్యక్తిగత ఎంపికే గమ్యాన్ని నిర్దేశిస్తుందని గుర్తుచేస్తుంది. సోషల్ మీడియా యుగంలో ఇతరుల జీవితాలతో పోల్చుకుంటూ మనల్ని మనం తక్కువ చేసుకునే ధోరణి పెరుగుతున్న వేళ, ఈ మాటలు కొత్త ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయి. కెరీర్ మలుపులు, బంధాల్లో మార్పులు, అలవాట్ల సవరణ -ప్రతి చిన్న నిర్ణయమూ జీవితాన్ని కొత్త దిశగా మళ్లించగలదు. సరైన దారి కోసం ఎదురుచూస్తూ కూర్చోవడం కంటే, ప్రస్తుత అవకాశాలతోనే ఉత్తమ నిర్ణయం తీసుకోవడమే విజయ రహస్యం. ఒకవేళ తప్పు జరిగినా, అదే జీవితం ముగింపు కాదని, ప్రతి మలుపూ మరో కొత్త అవకాశాన్నే తెస్తుందని ఈ సూక్తి భరోసా ఇస్తుంది.

ప్రసిద్ధ అమెరికన్ రచయిత్రి గేల్ ఫోర్మన్ రాసిన అద్భుతమైన సూక్తి మానవ జీవితంలో 'వ్యక్తిగత ఎంపిక' ప్రాధాన్యతను గుర్తుచేస్తోంది. పరిస్థితులు మన ప్రయాణాన్ని మార్చినా, మనం తీసుకునే నిర్ణయాలే మన గమ్యాన్ని నిర్దేశిస్తాయన్నది ఆమె రాసిన కోట్‌లోని అద్భుత సందేశం. "జీవితం అనేది ఒక చాక్లెట్ బాక్స్ లాంటిది. అందులో ఏముందో ఎవరికీ తెలియదు" అని 'ఫారెస్ట్ గంప్' సినిమాలో ప్రసిద్ధ డైలాగ్ ఉంటుంది. జీవితంలో చాలా అవకాశాలు మన ముందస్తు ప్రణాళికలు లేకుండానే వస్తాయి. అలాగే ఊహించని ఎదురుదెబ్బలు మనల్ని వేరే దారి పట్టేలా చేస్తాయి. ఇలాంటి అనిశ్చిత పరిస్థితులలో, ప్రసిద్ధ రచయిత్రి గేల్ ఫోర్మన్ చెప్పిన ఒక మాట మనకు జీవిత సత్యాన్ని గుర్తుచేస్తోంది.

'దారి ఏదైనా ఎంపిక నీదే'.. అనేది ఆలోచింపజేసే గేల్ ఫోర్మన్ జీవిత సూక్తి. అంటే -'జీవితం మిమ్మల్ని వేర్వేరు దారుల్లోకి తీసుకెళ్లవచ్చు. కానీ ఏ దారిలో వెళ్లాలో నిర్ణయించుకునే అవకాశం మీకే ఉంటుంది' అన్నది ఆమె భావన. ఫోర్మన్ చెప్పిన ఈ మాటల వెనుక బాధ్యత, సరైన ఎంపిక అనే రెండు ముఖ్యమైన అంశాలున్నాయి. మన చుట్టూ ఉన్న పరిస్థితులు మన ప్రయాణాన్ని శాసించినప్పటికీ, మన గమ్యస్థానాన్ని అవే నిర్ణయించాల్సిన అవసరం లేదు. కొత్త కెరీర్‌ను ఎంచుకోవడం, నచ్చని బంధాలనుంచి బయటకు రావడం, లేదా చెడు అలవాట్లు మార్చుకోవడం.. ఇలా మనం తీసుకునే ప్రతి చిన్న నిర్ణయం మన జీవితాన్ని ఒక కొత్త మలుపు తిప్పుతుంది. సరైన దారి కోసం ఎదురుచూస్తూ కాలం గడపడం కంటే, ప్రస్తుతం ఉన్న అవకాశాలతోనే ఉత్తమమైన నిర్ణయాలు తీసుకోవాలని ఫోర్మన్ చెబుతున్నారు. మన జీవిత గమనం కేవలం అదృష్టం మీదే కాకుండా, రోజువారీ జీవితంలో మనం చేసే ఎంపికలపైనే ఆధారపడి ఉంటుంది.

సోషల్ మీడియా యుగంలో ఉన్న మనం, ఇతరుల జీవితాల్లోని సంతోషకరమైన క్షణాలను చూస్తూ తరచుగా మనల్ని తక్కువ చేసుకుంటుంటాం. పక్క దారే బాగుందనే భ్రమలో బతుకుతుంటాం. కెరీర్ సవాళ్లు, ఆర్థిక ఇబ్బందులు, సాంకేతిక మార్పుల వల్ల భవిష్యత్తు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియని అయోమయం ప్రతి ఒక్కరిలోనూ నెలకొంది. ఇలాంటి సమయంలో ఫోర్మన్ మాటలు మనకు సరికొత్త ఆలోచనను ఇస్తాయి. విజయం అనేది ఎప్పుడూ ముందుగా నిర్ణయించిన దారిలో వెళ్లడంవల్ల మాత్రమే రాదు. సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోవడం ద్వారానే అద్భుతమైన విజయాలు సాధించవచ్చని సూక్తి గుర్తుచేస్తుంది. ఒకవేళ తప్పుడు నిర్ణయం తీసుకున్నా జీవితం ముగిసిపోలేదని, ప్రతి కొత్త మలుపు మరో కొత్త అవకాశాన్ని ఇస్తుందని ఇది మనలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది.

# చిన్న నమ్మకం.. పెద్ద అనుమానం!?


యూపీఐ ద్వారా చెల్లింపులు చేసే సాధారణ యూజర్లపై ఎలాంటి లావాదేవీ చార్జీలు విధించబోమని కేంద్ర ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసింది. వ్యక్తిగత లావాదేవీలు పూర్తిగా ఉచితంగానే కొనసాగుతాయని, భవిష్యత్తులో వ్యాపార రాయితీ రేటు (మర్చంట్ డిస్కౌంట్ రేట్ -ఎండీఆర్) అమలైనా, అది కేవలం ఎంపిక చేసిన కొన్ని వ్యాపార లావాదేవీలపై, ఒక నిర్దిష్ట పరిమితికి మించిన విలువపై మాత్రమే నామమాత్రపు రేటుతో విధిస్తారని ప్రభుత్వం వివరించింది. పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ యాక్ట్ 2007లో సెక్షన్ 10ఏ సవరణ కోసం ప్రతిపాదించిన టాక్సేషన్ అండ్ అదర్ లాస్ (సవరణ) బిల్లు 2026, ఆగస్టు 6న లోక్‌సభలో మూజువాణి ఓటుతో ఆమోదం పొందింది. దీన్ని చర్చ లేకుండా, సభలో గందరగోళం మధ్యే ఆమోదించడం గమనార్హం. ఈ బిల్లు, నోటిఫై చేసిన ఎలక్ట్రానిక్ చెల్లింపు విధానాలపై చార్జీలు నిషేధించే ప్రస్తుత చట్టపరమైన నిబంధనను తొలగిస్తుంది. బిల్లు ఉభయ సభల ఆమోదం పొంది చట్టంగా మారిన తర్వాత, యూపీఐ, ఇతర డిజిటల్ చెల్లింపు విధానాలపై ఎండీఆర్ వసూలు చేసేందుకు బ్యాంకులు, చెల్లింపు సేవా సంస్థలకు అనుమతి ఇచ్చే హక్కు ప్రభుత్వానికి లభిస్తుంది. అయితే, ఎండీఆర్ అమలు చేయాలా వద్దా? చేస్తే దాని రేటు ఎంత ఉండాలనే దానిపై తుది నిర్ణయం ఎన్‌పీసీఐ నేతృత్వంలోని యూపీఐ, సర్వీస్ స్టీరింగ్ కమిటీ తీసుకుంటుందని కేంద్రం స్పష్టం చేసింది. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ సంజయ్ మల్హోత్రా సైతం, ప్రస్తుతం ఎండీఆర్ గురించి చర్చించడం "తొందరపాటు" అని వ్యాఖ్యానించారు.




అయితే, ప్రభుత్వం పదేపదే స్పష్టత ఇచ్చినప్పటికీ, డిజిటల్ చెల్లింపుల వ్యవస్థపై దేశంలో తీవ్ర చర్చ కొనసాగుతోంది. యూపీఐ లావాదేవీలపై ఫీజురహిత విధానాన్ని తొలగించడానికి ఈ సవరణ మార్గం సుగమం చేస్తుందని, భవిష్యత్తులో డిజిటల్ చెల్లింపులపై ఎండీఆర్ విధించే అవకాశాన్ని పెంచుతుందని కాంగ్రెస్ నేత జైరామ్ రమేష్ ఆరోపించారు. ఇలాంటి రుసుము అంతిమంగా సాధారణ యూజర్లపైనే భారంగా మారుతుందని ఆయన వాదించారు. దీనిపై స్పందించిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఎండీఆర్ కేవలం వ్యాపారులకు మాత్రమే వర్తిస్తుందని, సాధారణ వినియోగదారులకు కాదని పునరుద్ఘాటించారు. దీనివల్ల బ్యాంకులు, ఫిన్‌టెక్ కంపెనీలు మౌలిక సదుపాయాలు, ఆవిష్కరణలు, భద్రతపై మరింత పెట్టుబడి పెట్టగలుగుతాయని, ఇది అంతిమంగా యూపీఐ యూజర్లందరికీ ప్రయోజనం చేకూరుస్తుందని ఆమె పేర్కొన్నారు. బిల్లు ప్రవేశపెట్టిన సమయంలో ప్రతిపక్షం నిర్మాణాత్మకంగా చర్చలో పాల్గొనివుంటే, ఈ అంశాన్ని సభలోనే స్పష్టం చేసేవారమని కూడా ఆమె వ్యాఖ్యానించారు. ఆర్థికవేత్త జయతీ ఘోష్ సైతం, మంత్రి ప్రకటనలోని ఆర్థిక తర్కాన్ని పక్కనపెట్టినా, అంతిమ భారం వినియోగదారులపైనే పడుతుందని అభిప్రాయపడ్డారు. యూపీఐ వినియోగించే వ్యాపారుల్లో అత్యధికులు చిన్న వర్తకులేనని, వారిపై పడే భారం ధరల రూపంలో సామాన్యులకు బదిలీ అవుతుందని ఆమె వాదించారు. దీనికి భిన్నంగా, పేమెంట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన ఒక పత్రంలో, వినియోగదారులు, చిన్న వ్యాపారుల యూపీఐ లావాదేవీలపై ఎలాంటి రుసుము ఉండదని, భవిష్యత్తులో పెద్ద వ్యాపారులపై ఏదైనా రుసుము విధించినా యూజర్లు అదనంగా చెల్లించాల్సిన అవసరం ఉండదని స్పష్టం చేసింది. యూపీఐ ఇప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద రియల్-టైమ్ చెల్లింపుల వ్యవస్థగా అవతరించిన నేపథ్యంలో, దాన్ని సురక్షితంగా, సజావుగా నడపడానికి నిరంతర పెట్టుబడి అవసరమని, ప్రస్తుతం ఈ వ్యవస్థ ఖర్చును బ్యాంకులు, చెల్లింపు సేవా సంస్థలే భరిస్తున్నాయని కౌన్సిల్ పేర్కొంది.

ఈ వివాదానికి మరో కోణం కూడా ఉంది. అమెరికా ఒత్తిడికి భారత్ లొంగిపోతోందన్న ఆరోపణ. 2026 మార్చిలో విడుదలైన అమెరికా విదేశీ వాణిజ్య అవరోధాల నివేదిక, భారత్‌లో యూపీఐ, రూపేలకు వర్తించే జీరో ఎండీఆర్ విధానాన్ని వ్యతిరేకించిందని, ఇది వీసా, మాస్టర్‌కార్డ్ వంటి అమెరికా చెల్లింపు కంపెనీలకు అసమాన పోటీ వాతావరణాన్ని సృష్టిస్తోందని అమెరికా భావిస్తున్నట్టు నివేదికలు వెల్లడించాయి. వాణిజ్య వ్యవహారాల థింక్ ట్యాంక్ గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (జీటీఆర్ఐ) డైరెక్టర్ అజయ్ శ్రీవాస్తవ ప్రకారం, జీరో ఎండీఆర్ విధానం, రూపే ప్రోత్సాహం, డేటా స్థానికీకరణ నిబంధనలు, యూపీఐ యాప్‌లకు ఎన్‌పీసీఐ ప్రతిపాదించిన 30 శాతం మార్కెట్ వాటా పరిమితిపై అమెరికా అభ్యంతరం వ్యక్తం చేసింది. అమెరికా ఒత్తిడికి లొంగి భారత్ తన దేశీయ చెల్లింపు వ్యవస్థలపై విధానాలు మార్చుకోకూడదని జీటీఆర్ఐ సూచించింది. అయితే, యూపీఐ నిర్వహణ, భద్రత, సైబర్ సెక్యూరిటీ, మోసాల నివారణ ఖర్చులు గణనీయంగా ఉన్నందున, దీర్ఘకాలంలో నిలకడైన ఆర్థిక నమూనా అవసరం కావచ్చని కూడా థింక్ ట్యాంక్ అంగీకరించింది. దీనికి భిన్నంగా, బీజేపీ ఐటీ విభాగం ఇన్‌చార్జ్ అమిత్ మాలవీయ, ఈ ఆరోపణలు నిరాధారమైనవని, గతంలోనూ యూపీఐపై విదేశీ చెల్లింపు సంస్థల నుంచి అభ్యంతరాలు వచ్చినా భారత్ ఎన్నడూ వెనక్కి తగ్గలేదని వాదించారు. 2018లో మాస్టర్‌కార్డ్ అధికారికంగా ఫిర్యాదు చేసినా భారత్ తన విధానం మార్చుకోలేదని గుర్తుచేశారు. చెల్లింపుల పరిశ్రమకు చెందిన సీనియర్ అధికారుల ప్రకారం, 95 శాతానికి పైగా యూపీఐ చెల్లింపులపై ఎలాంటి రుసుములు ఉండవని, ఈ మార్పులకు భారత్-అమెరికా వాణిజ్య చర్చలతో సంబంధం లేదని కూడా స్పష్టం చేశారు.

చివరిగా, ఈ వివాదంలో నిజమైన ప్రమాదం ఎక్కడుందో గమనించాలి. చట్టపరమైన నిబంధన తొలగించడం, వెంటనే రుసుములు విధించడం రెండూ వేర్వేరు విషయాలు. ప్రస్తుతానికి యూజర్లపై ఎలాంటి భారం పడదని అన్ని పక్షాలూ అంగీకరిస్తున్నా, భవిష్యత్తులో పెద్ద వ్యాపారులపై విధించే రుసుములు, పరోక్షంగా ధరల పెంపు రూపంలో సామాన్యులపైనే పడే అవకాశం ఉందన్న ప్రతిపక్షాల ఆందోళనను పూర్తిగా కొట్టిపారేయలేం. అదే సమయంలో, ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ చెల్లింపు వ్యవస్థను నిర్వహించడానికి అవసరమైన నిధులను, కేవలం ప్రభుత్వ రాయితీలపైనే ఆధారపడకుండా, స్థిరమైన ఆర్థిక నమూనా ద్వారా సమకూర్చుకోవాల్సిన అవసరాన్ని కూడా విస్మరించలేం. అయితే, ఈ కీలకమైన నిర్ణయాన్ని పార్లమెంటులో సరైన చర్చ లేకుండా, గందరగోళం మధ్యే ఆమోదించడం ప్రజాస్వామిక ప్రక్రియకు తగినది కాదు. యూపీఐ విజయగాథలో జీరో ఎండీఆర్ విధానానిదే కీలక పాత్ర అయినందున, భవిష్యత్తులో ఏదైనా మార్పు చేసేముందు, అది సామాన్య వినియోగదారులపై ఎలాంటి పరోక్ష భారం మోపకుండా, పారదర్శకంగా, విస్తృత సంప్రదింపులతో నిర్ణయం తీసుకోవడమే సముచితం. ■




ఎప్పుడు అవకాశం వచ్చినా వెంటనే నవ్వండి. ఆ నవ్వును నలుగురితో పంచుకోండి. ఎందుకంటే, చిన్న చిరునవ్వు శరీరంలో కొత్త ఉత్సాహాన్ని నింపుతుంది. శరీరంలోని రసాయనిక వ్యవస్థను (ఫిజియోలాజికల్ కెమిస్ట్రీ) సానుకూలంగా మారుస్తుంది. ఒక్క నవ్వు, ఒత్తిడి హార్మోన్లను తగ్గించి, ఆనంద రసాయనాలను విడుదల చేస్తుంది. ఇది ఖరీదైన ఔషధం కంటే శక్తివంతమైన చికిత్స. అందుకే బాధలో ఉన్నా, ఒక్క క్షణం నవ్వగలిగే ధైర్యం చేయండి. ఆ నవ్వే మీలోని యుద్ధాన్ని సగం గెలిపిస్తుంది. నవ్వు పంచేకొద్దీ పెరిగే అరుదైన సంపద, దాన్ని ఈరోజే పంచడం మొదలుపెట్టండి.

-మహాదేవ

## వింతల్లో వింతలు

# చికెన్‌లో వింత వస్తువు




అమెరికాలోని టెక్సాస్‌కు చెందిన ఒక జంట, ప్రముఖ ఫాస్ట్‌ఫుడ్ చైన్ 'పాపేస్'పై 15 లక్షల డాలర్లకు పైగా నష్టపరిహారం కోరుతూ దావా వేసింది. హ్యూస్టన్‌లోని ఒక పాపేస్ షాపులో జూలై 25న కొనుగోలు చేసిన చికెన్ ముక్కలో కండోమ్‌ను పోలిన వస్తువు ఇమిడి ఉన్నట్టు గుర్తించామని జస్టిన్ హోవార్డ్, డానియెల్ మెక్‌కిన్నన్ దంపతులు పేర్కొన్నారు. దీంతో వికారం, తీవ్ర మానసిక క్షోభకు గురయ్యామని, ఫిర్యాదు చేసినప్పుడు సిబ్బంది సీరియస్‌గా తీసుకోకుండా అపహాస్యం చేశారని ఆరోపించారు. వెంటనే డబ్బు వాపసు చేయకుండా, పదేపదే కొత్త చికెన్ ఇచ్చేందుకే సిబ్బంది ప్రయత్నించారని దావాలో పేర్కొన్నారు. అయితే, తమ అంతర్గత సీసీటీవీ ఫుటేజీలో ఈ ఆరోపణకు ఎలాంటి ఆధారాలు కనిపించలేదని పాపేస్ యాజమాన్యం స్పష్టం చేసింది.

# మూడులో మురిపిస్తాడా?



ఐపీఎల్ ద్వారా వెలుగులోకి వచ్చిన ఎందరో కుర్రాళ్లు భారత జట్టులో స్టార్లుగా ఎదిగారు. 2020లో తన అరంగేట్ర ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున మెరుపులు మెరిపించిన కర్ణాటక యువ బ్యాటర్ దేవ్‌దత్ పడిక్కల్ కూడా టీమ్‌ఇండియాలో సుస్థిర స్థానం సంపాదిస్తాడని అంచనా వేశారు విశ్లేషకులు. అంతర్జాతీయ క్రికెట్లో రాణించగల టెక్నిక్, దూకుడు రెండూ ఉన్న కుర్రాడతను. అయితే ఆరేళ్లు గడిచాక చూస్తే.. టీమ్‌ఇండియా తరఫున 2 టెస్టులు, 2 టీ20లు మాత్రమే ఆడాడు పడక్కిల్. ఇప్పుడు కెరీర్‌ను చక్కదిద్దుకోవడానికి శ్రీలంక పర్యటన రూపంలో అతడికో అద్భుత అవకాశం దక్కింది.

ఐపీఎల్‌లో మొదట్నుంచి పడిక్కల్ నిలకడగానే రాణిస్తున్నప్పటికీ.. టీమ్‌ఇండియాలో ఎక్కువ అవకాశాలు దక్కించుకోలేకపోయాడు. 2020 ఐపీఎల్‌లో వెలుగులోకి వచ్చిన అతడు తర్వాతి ఏడాది టీ20 జట్టులోకి వచ్చాడు. కానీ రెండు మ్యాచ్‌ల్లో 38 పరుగులే చేయడంతో వేటు పడింది. మళ్లీ పొట్టి క్రికెట్లో ఇంకో ఛాన్స్ అందుకోలేకపోయాడు. మూడేళ్ల తర్వాత, 2024లో టెస్టు జట్టు నుంచి పిలుపొచ్చింది. రెండు మ్యాచ్‌ల్లో ఓ అర్ధశతకం సహా 90 పరుగులతో పర్వాలేదనిపించాడు. కానీ మళ్లీ అతడికి తుది జట్టులో చోటు దక్కలేదు. కొన్ని సిరీస్‌లకు జట్టులో ఉన్నా మైదానంలోకి దిగే అవకాశం రాలేదు. అయితే ఇప్పుడు శ్రీలంక పర్యటనలో పడిక్కల్ తుది జట్టులో ఆడడం ఖాయం. పరిస్థితులు అతడికి అంత అనుకూలంగా ఉన్నాయి. గత రంజీ సీజన్లో 6 మ్యాచ్‌ల్లో 60కి పైగా సగటుతో అతను 543 పరుగులు చేశాడు. వన్డే టోర్నీ విజయ్ హజారేలో అయితే 9 మ్యాచ్‌ల్లో ఏకంగా 90కి పైగా సగటుతో 725 పరుగులు రాబట్టాడు. ఈ ఏడాది ఐపీఎల్‌లోనూ అతను ఆకట్టుకున్నాడు. దీంతో లంకతో టెస్టు సిరీస్‌కు జట్టులో చోటు దక్కింది. అయితే కొన్ని రోజుల ముందు వరకు పడిక్కల్ తుది జట్టులో ఆడడం సందేహంగానే ఉంది. కానీ జట్టులోకి ఎంపికైనప్పటికీ, గాయం నుంచి కోలుకోకపోవడంతో సాయి సుదర్శన్ ఈ సిరీస్‌కు అందుబాటులో లేకుండా పోయాడు. అదే సమయంలో శ్రీలంక క్రికెట్ ఎలెవన్‌తో సన్నాహక మ్యాచ్‌లో మూడో స్థానంలో ఆడుతూ సూపర్ సెంచరీ (142 నాటౌట్) సాధించాడు దేవ్‌దత్. దీంతో టెస్టు సిరీస్‌లో అతనే మూడో నంబర్ బ్యాటర్ అని తేలిపోయింది. రెండు మ్యాచ్‌ల్లోనూ తుది జట్టులో ఆడడం ఖాయమైంది, పైగా ఫామ్‌లో ఉన్నాడు. కాబట్టి నిలకడగా ఆడి తన సత్తాను రుజువు చేసుకోవడానికి పడిక్కల్‌కు ఇంతకంటే మంచి అవకాశం మరొకటి ఉండదు.

సన్నద్ధత గట్టిగానే..: శ్రీలంక సిరీస్ కోసం పడిక్కల్ గట్టి సన్నద్ధతతోనే వచ్చాడు. ఈ సిరీస్‌కు తాను ఎంపిక కాగానే.. బెంగళూరులో అతను తన వ్యక్తిగత కోచ్ మహ్మద్ నసీరుద్దీన్‌తో కలిసి ప్రత్యేక ప్రాక్టీస్ ఏర్పాట్లు చేసుకున్నాడు. లంకలో ఉపయోగించే కూకాబుర్రా బంతుల్ని తెప్పించుకుని, అక్కడి పిచ్‌లకు దగ్గరగా ఉండేలా స్పిన్ బాగా తిరిగే వికెట్ల మీద ప్రాక్టీస్ చేశాడు. జూనియర్ స్థాయిలో స్పిన్నర్లతో వందల కొద్దీ బంతులు వేయించుకుని సాధన సాగించాడు. మరోవైపు భారత్-ఎ తరఫున శ్రీలంక పర్యటనకు వెళ్లడమూ అతడికి కలిసొచ్చింది. ఆ ప్రభావం ఇటీవలి ఎస్‌ఎల్‌సీ ఎలెవన్‌తో సన్నాహక మ్యాచ్‌లో బాగానే కనిపించింది. లంక స్పిన్నర్లను అతను సమర్థంగా ఎదుర్కొని శతకం సాధించాడు. మరి ఇదే జోరు టెస్టు సిరీస్‌లోనూ కొనసాగించి టెస్టు జట్టులో తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటాడేమో చూడాలి.

# 2027 వన్డే ప్రపంచకప్‌లో అఫ్గానిస్థాన్




బెల్‌ఫాస్ట్: 2027 వన్డే ప్రపంచకప్‌నకు అఫ్గానిస్థాన్ అర్హత సాధించింది. సోమవారం ఐర్లాండ్‌పై విజయంతో ఈ ప్రతిష్ఠాత్మక టోర్నీలో బెర్తు ఖాయం చేసుకుంది అఫ్గాన్. ఐసీసీ నిబంధనల ప్రకారం సెప్టెంబర్ వరకు టాప్-8లో ఉన్న జట్లు ఈ టోర్నీకి అర్హత సాధిస్తాయి. ఈ గెలుపుతో అఫ్గాన్ వన్డే ర్యాంకింగ్స్‌లో 8వ స్థానాన్ని పదిలం చేసుకుంది. తుది గడువు వరకూ ఆ జట్టు ఎనిమిదో స్థానం కోల్పోదు కాబట్టి ప్రపంచకప్‌లో అఫ్గాన్ స్థానం ఖాయమైంది. ఐర్లాండ్ పర్యటనలో ఉన్న అఫ్గానిస్థాన్ మూడో వన్డేలో ఆతిథ్య జట్టుపై 3 వికెట్ల తేడాతో గెలిచి, అయిదు మ్యాచ్‌ల సిరీస్‌లో 2-0 ఆధిక్యం దక్కించుకుంది. మొదట ఘజన్‌ఫర్ (3/29), రషీద్ ఖాన్ (3/44), యామిన్ అహ్మద్‌జాయ్ (2/35) బంతితో విజృంభించడంతో ఆతిథ్య జట్టు 46.3 ఓవర్లలో 206 పరుగులకే కుప్పకూలింది. మార్క్ అడైర్ (36), కేడ్ కార్మికేల్ (32), జై ముంద్రా (31) పోరాడటంతో ఆ జట్టు 200 మార్కును అందుకుంది. ఛేదనలో గవిన్ హోయ్ (4/34) ధాటికి అఫ్గానిస్థాన్ కూడా తడబడింది. అయితే రహ్మానుల్లా గుర్బాజ్ (71) కీలక ఇన్నింగ్స్ ఆడడంతో అఫ్గాన్ 44.5 ఓవర్లలో లక్ష్యాన్ని అందుకుంది. అతడికి తోడు రషీద్ (37 నాటౌట్) రాణించాడు. తొలి వన్డే రద్దు కాగా.. నాలుగో వన్డే బుధవారం జరగనుంది.

# కొత్త ఫార్మాట్‌లో వరల్డ్ కప్.. ఐసీసీపై విమర్శలు




2027 వన్డే ప్రపంచ కప్ (ఔశీతీశ్రీ‌స జబజూ) ఫార్మాట్‌లో మార్పులు చేయడంపై ఐసీసీని స్కాట్లాండ్, నెదర్లాండ్స్ క్రికెట్ బోర్డులు తీవ్రంగా విమర్శించాయి. టోర్నీ ఆరంభానికి 18 నెలల కంటే తక్కువ సమయమే ఉన్నా ఐసీసీ గణనీయమైన మార్పులు చేయడం తీవ్ర నిరాశకు గురిచేసిందని రెండు దేశాలు సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. ఈ మార్పులు అసోసియేట్ దేశాల క్రికెట్ అభివృద్ధిని దెబ్బతీసే ప్రమాదముందని.. కొత్త విధానం వల్ల వర్ధమాన దేశాలకు అవకాశాలు తగ్గుతాయని పేర్కొన్నాయి. అసోసియేట్ దేశాలను ప్రభావితం చేసే కీలక నిర్ణయాలు తీసుకునే ముందు మరింతగా సంప్రదింపులు జరిపితే బాగుండేదని స్కాట్లాండ్, నెదర్లాండ్స్ క్రికెట్ బోర్డులు అభిప్రాయపడ్డాయి.

**కొత్త ఫార్మాట్ ఇలా..**

వచ్చే ఏడాది సౌతాఫ్రికా, జింబాబ్వే, నమీబియా వేదికగా జరగనున్న వరల్డ్ కప్ ఫార్మాట్‌ను ఐసీసీ ఇటీవల మార్చింది. మొత్తం 14 జట్లు పాల్గొంటాయి. అయితే, అర్హత సాధించిన జట్లలో చివరి మూడు జట్లు సూపర్ సిరీస్‌లో తలపడతాయి. ఇందులో అగ్రస్థానంలో నిలిచిన జట్టు మిగతా 11 టీమ్‌లతో కలిసి ప్రధాన రౌండ్‌కు అర్హత సాధిస్తుంది. అప్పుడు 12 జట్లను రెండు గ్రూప్‌లుగా విభజించి 30 మ్యాచ్‌లు నిర్వహిస్తారు. ప్రతి గ్రూప్ నుంచి టాప్-3లో నిలిచిన జట్లు తదుపరి రౌండ్‌కు క్వాలిఫై అవుతాయి. అంతేకాకుండా ఈ రెండు గ్రూప్‌ల్లో ఉత్తమ ప్రదర్శన చేసిన నాలుగో అత్యుత్తమ టీమ్ కూడా అర్హత సాధిస్తుంది. ఈ ఏడు జట్లు మూడో దశ అయిన సూపర్-7లోకి అడుగుపెడతాయి. ఈ రౌండ్‌లో 21 మ్యాచ్‌లు నిర్వహిస్తారు. టాప్-4 జట్లు సెమీ ఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి.

# నెగెటివిటీపై తీవ్రంగా కలత చెందిన డిజిటల్ ప్రిన్సెస్



రోజ్-గోల్డ్ సీక్విన్డ్ దుస్తుల్లో మెరిసిపోతున్న రూహి సింగ్





డేటా -డిజిటల్ యుగంలో సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, కంటెంట్ క్రియేటర్లు వెండితెరపై అడుగుపెట్టడం ఒక కొత్త ట్రెండ్‌గా మారింది. లక్షలాది మంది ఫాలోవర్లు ఉన్న డిజిటల్ తారలు సినిమాలో నటించడం వల్ల ప్రాజెక్ట్‌లకు తక్షణ ప్రచారం దక్కుతుందనేది నిజమే అయినా... ఆ ఫాలోయింగ్ థియేటర్లలో టికెట్లు తెగే మంత్రంగా మారుతుందా? లేదా? అనే అంశంపై తీవ్రమైన విశ్లేషణ మొదలైంది. సోషల్ మీడియాలో వచ్చే విమర్శలు, ట్రోలింగ్‌ను తట్టుకుంటూ ముందుకు సాగడం ఒక ఎత్తైతే, నటన ద్వారా ప్రేక్షకులను మెప్పించడం మరొక ప్రధాన సవాలుగా నిలుస్తోంది. ఇటీవల నటుడు రాఘవ్ జుయల్, ప్రముఖ కంటెంట్ క్రియేటర్ నిహారిక ఎన్‌ఎమ్ సోషల్ మీడియాలో వచ్చే ప్రతికూలతలపై స్పందిస్తూ --కుచ్ తో లోగ్ కహేంగే, లోగో కా కామ్ హై కెహ్నా-- అంటూ స్పష్టం చేశారు. నెగెటివిటీని పట్టించుకోకుండా తమ పనిపై మాత్రమే దృష్టి పెడతామని చెప్పిన విధానం ప్రతికూలతలను ఎదుర్కొనే నైజానికి అద్దం పడుతోంది. అయితే సోషల్ మీడియాలో మిలియన్ల కొద్దీ ఫాలోవర్లు ఉన్నా అది బాక్సాఫీస్ విజయానికి గ్యారెంటీ కాదని ఇటీవలి పరిణామాలు రుజువు చేస్తున్నాయి.ఇన్‌స్టాలో 34లక్షల మంది పైగా ఫాలోవర్లు ఉన్న నిహారిక ఎన్‌ఎమ్ కథానాయికగా నటించిన -భాయ్ తేరా స్టార్ హై- చిత్రం మొదటి రోజు పాతిక లక్షల స్వల్ప వసూళ్లను మాత్రమే సాధించింది. డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లలో ఫ్రీగా చూసే కంటెంట్‌కి ఉత్సాహం చూపే నెటిజన్లు, థియేటర్‌కి వచ్చి టికెట్ కొని సినిమా చూడటానికి కేవలం ఫాలోయింగ్ ఒక్కటే సరిపోదని ఈ ఫలితం స్పష్టం చేసింది. డిజిటల్ పాపులారిటీ వల్ల సినిమాకి ఆరంభంలో కొంత పబ్లిసిటీ లభించినా థియేటర్ రన్ అనేది పూర్తిగా నటన, కథాబలంతో పాటు ఇంకా చాలా చాలా అంశాలపై ఆధారపడి ఉంటుంది.అదే సమయంలో డిజిటల్ మీడియా నుండి వచ్చి నటన ద్వారా నిరూపించుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. క్రియేటర్ ధర్నా దుర్గా ఓటీటీ చిత్రం -మా బహెన్-లో కనబరిచిన నటనకు ప్రేక్షకుల నుండి మంచి ప్రశంసలు దక్కాయి. సోషల్ మీడియా ఇమేజ్‌ను పక్కన పెట్టి.. పాత్రకు తగ్గట్టుగా ప్రాణం పోస్తే ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారని ఆమె నిరూపించారు. అలాగే 20 మిలియన్ల కంటే ఎక్కువ ఫాలోవర్లు ఉన్న భువన్ బామ్ -కుకూ కీ కుండలి- చిత్రంతో వెండితెరకు పరిచయం అవుతుండగా... ఎల్విష్ యాదవ్ కూడా టైగర్ ష్రాఫ్‌తో కలిసి నటించేందుకు సిద్ధమవుతున్నారు.ముగింపుగా... సోషల్ మీడియా నెట్‌వర్కింగ్ క్రియేటర్లకు సినీ పరిశ్రమ తలుపులు సులువుగా తెరుచుకునేలా తోడ్పడవచ్చు కానీ... పరిశ్రమలో నిలదొక్కుకోవడానికి మాత్రం నిజమైన ప్రతిభ, స్క్రీన్ ప్రెజెన్స్.. నటన మాత్రమే ప్రామాణికం. ట్రోలింగ్‌ను దాటుకుని రావడం ఎంత ముఖ్యమో.. కంటెంట్ క్రియేటర్ అనే ముద్ర నుంచి బయటపడి నిజమైన నటుడిగా గుర్తింపు తెచ్చుకోవడం అంతకంటే ప్రధానం. నటనలోని నాణ్యత, బలమైన కథనం ఉన్నప్పుడే డిజిటల్ స్టార్ల సినీ ప్రయాణం సుదీర్ఘంగా సాగుతుంది.

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com